అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 02 జూన్ 2025 పేజీలు : 04

- పేదల బియ్యాన్ని సక్రమంగా పంపిణీ చేయపోతే డీలర్ల లైసెన్స్ రద్దు చేస్తాం
- కూటమి ప్రభుత్వంలో డీలర్ల ద్వారా నేరుగా పెదలకే రేషన్ పంపిణీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం
- వృద్ధుల ఇంటి వద్దకు స్వయంగా వెళ్లి సరుకులు అందించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

ఇది ప్రజా సంక్షేమ ప్రభుత్వం

బీసీ కాలనీలో రేషన్ షాప్ ప్రారంభిస్తున్న దృశ్యం , వృద్ధులకు ఇంటి వద్ద నిత్యవసర సరు కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి, తెదేపా నాయకులు దృశ్యం

కొత్తచెరువు జూన్ 01 ప్రభాతవార్త: గత వైసిపి ప్రభుత్వంలో పేదల బియ్యాన్ని కూడా మగ్గింగ్‌చేసి వైసిపిపెద్దలు సొమ్ము చేసుకున్నారని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజవర్గం కొత్త చెరువు మండల కేంద్రంలో బీసీ కాలనీ లో ఆదివారం ప్రభుత్వ చౌక ధాన్య పు ద్వారా బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలసి ఎమ్మెల్యే పల్లెసింధూరరెడ్డి ప్రారంభించారు. అనంతరం వృద్ధుల ఇంటికివద్దకు ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి నిత్యావసర వస్తువులు అందజేశారు. పేదలకు రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి కి స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమిపార్టీల నాయకులు కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లాడుతూ, గతఐదేళ్ల వైసిపిపాలనలో పేదలకు ఇచ్చే రేషన్ బియ్యం సైతం పక్కదారి పట్టించారని మండిపడ్డారు. పేదలబియ్యం అక్రమాలను అరికట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుందని చెప్పారు. డీల ర్లు ఉదయం నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయంత్రం నాలు గు గంటల నుంచి 8 వరకు చౌక ధాన్యపు బియ్యా న్ని పంపిణీ చేయా లన్నారు ప్రతినెల ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు డీలర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు పేదల బియ్యాన్ని సక్రమంగా పంపిణీ చేయని డీలర్ల లైసెన్స్ రద్దు చేస్థామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం లో డీలర్ల ద్వారా ప్రజలకు సరుకులు పంపిణీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారని అన్నారు. పేదల కడుపు నిండా మూడు పూటలా అన్నం తిం టున్నారు అంటే టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరా మారా వే ముఖ్య అధ్యుడు అన్నారు. టిడిపిని ప్రజలు జీవితాంతం గుర్తు పెట్టుకుంటారని పేర్కొన్నా రు.అర్హులైన పేదవారు నూతన రేషన్ కార్డ్స్ కొరకు దరఖా స్తు చేసుకోవాలన్నారు . మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ,వైసిపి ప్రభు త్వంలో పేదలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని కూడా వివిధ మార్గాల్లో స్మగ్లింగ్ చేసి ప్రజల సొమ్ము దోచుకున్నారని మండిపడ్డారు. టిడిపి ప్రభుత్వం తీసుకొచ్చిన రూ.2 లకే కిలో బియ్యం ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థా యి గా నిలిచిపోతారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయక త్వంలో నెలలో 15 రోజులు ప్రభుత్వ చౌక ధాన్యపు డీలర్ల ద్వారా ప్రజలకు పంపిణీ చేస్తారని తెలిపారు. వృద్ధుల ,వికలాంగులకు స్వయంగా ఇంటి వద్ద కు నిత్యావసర సరకులు అందజేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీని యర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు టౌన్ కన్వీనర్ వలిపి శ్రీని వాసులు మాజీ సర్పంచ్ మాణిక్యం బాబా కాంట్రాక్ట్ లక్ష్మీ నారాయణ బండ్లపల్లి రాజు గడపర్తి శేషప్ప సూర్య ప్రకాష్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రఘు పతి భాగ్యలక్ష్మి కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు,స్టార్ డీలర్లు , తదితరులు పాల్గొన్నారు

జూనియర్ కళాశాలగా నసనకోట ఎంజేపీ

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత హామీ - బీసీల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం
- బీసీల ద్రోహి జగన్... బీసీల పక్షపాతి సీఎం చంద్రబాబు - ఎమ్మెల్యే పరిటాల సునీతపై మంత్రి సవిత ప్రశంసలు
- 10 ఎకరాల స్థలంతో పాటు ఏసీలు, ఫ్యాన్లు అందజేశారని కొనియాడిన మంత్రి సవిత

ఎంజెపి పాఠశాలలోని హాస్టల్ గదులను పరిశీలిస్తున్న మంత్రి సవిత, ఎమ్మెల్యే పరిటాల సునీత

రామగిరి, జూన్ 1 ప్రభాతవార్త రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలం నసనకోట ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలను జూనియర్ కళాశాలగా అప్ గ్రేడ్ చేయనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. నసనకోటలోని ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిసి మంత్రి సవిత ఆదివారం సందర్శించారు. తరగతి గదులను, విశ్రాంతి గదులను, కంప్యూటర్ ల్యాబ్స్, వంటగది, బాత్రూమ్‌లను, మరుగుదొడ్లను పరిశీలించారు. పది ఎకరాల సువిశాల ప్రాంగణంలో మౌలిక వసతులతో కూడిన ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాల నిర్మించడంపై మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిసి మంత్రి సవిత మాట్లాడారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బీసీల విద్యకు అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. రాష్ట్రంలో అసంపూర్తిగా నిలిచిపోయిన ఎంజేపీ స్కూళ్ల నిర్మాణానికి తమ ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. గత టీడీపీ ప్రభుత్వం హయాంలో రామగిరి మండలం నసనకోటలోని ఎంజేపీ బాలికల పాఠశాలను పది ఎకరాల్లో నిర్మించారన్నారు. ఈ స్కూల్ నిర్మాణానికి దివంగత టీడీపీ నాయకుడు, మాజీ మంత్రివర్యులు కీ శే పరిటాల రవీంద్ర పేరున ఆయన సతీమణి, ఎమ్మెల్యే పరిటాల సునీత పది ఎకరాలు భూమి అందజేయడంపై మంత్రి సవిత సునీతను అభినందించి హర్షం వ్యక్తంచేశారు.

హాస్టల్ వార్డెన్‌తో మాట్లాడుతున్న మంత్రి, ఎమ్మెల్యేలు

జూనియర్ కాలేజీగా అప్ గ్రేడ్ : కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా నసనకోట ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలను నిర్మించారని మంత్రి సవిత తెలిపారు. ఇంటర్ విద్యకు కావాల్సిన అన్ని వసతులు, సౌకర్యాలు కూడా ఉండడంతో, విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కోరిక మేరకు నసనకోట ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలను జూనియర్ కాలేజీగా అప్ గ్రేడ్ చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ప్రస్తుతం విద్యనభ్యసిస్తున్న విద్యార్థినులంతా ఇంటర్ విద్య కూడా ఇక్కడే పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

బీసీల ద్రోహి జగన్... బీసీల పక్షపాతి చంద్రబాబు : రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు, హాస్టళ్లను ఏర్పాటు చేసిన ఘనత అన్న ఎన్టీఆర్‌దేనని మంత్రి సవిత తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న గురుకుల పాఠశాలలన్నీ టీడీపీ ప్రభుత్వాల హయాంలోనే ఏర్పాటయ్యాయ న్నారు. 2014-19 మధ్య అప్పటి తమ ప్రభుత్వం కొత్త గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడంతో, వాటికి శాశ్వత భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసిందన్నారు. ఆ తరవాత వచ్చిన జగన్... అప్పటికే 70-80 శాతం మేర పూర్తయిన శ్రీకాకుళం, మడకశిర, పులివెందుల... ఇలా పలు చోట్ల ఎంజేపీ స్కూళ్ల భవన నిర్మాణాలను పట్టించుకోలేదన్నారు. అధికారంలోకి రాగానే, సీఎం చంద్రబాబునాయుడు ఎంజేపీ స్కూళ్ల భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేశారన్నారు. బీసీల ద్రోహి జగన్ అయితే, బీసీల పక్షపాతి సీఎం చంద్రబాబు అని మంత్రి సవిత తెలిపారు.

ఎమ్మెల్యే సునీతపై మంత్రి సవిత ప్రశంసలు : రాప్తాడులో బీసీ బిడ్డల విద్య కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీతను మంత్రి సవిత ప్రశంసించారు. తన భర్త, దివంగత నేత కీ.శేపరిటాలరవీంద్ర పేరు మీద ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాల నిర్మాణానికి పదిఎకరాలు భూమి అందజేశారన్నారు. కేవలం స్థలం మాత్రమే ఇవ్వడం కాకుండా, కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా సొంత నిధులతో తరగతి గదుల్లో ఏసీలు, ఫ్యాన్లు, ఫ్రిజ్‌లు, స్టవ్‌లు, వంట పాత్రలు లాంటి నిత్యావసరాలు సైతం ఏర్పాటు చేశారని మంత్రి సవిత కొనియాడారు. అంతకుముందు ఎంజేపీ స్కూల్‌ను పరిశీలించడానికివచ్చిన మంత్రి సవిత కు, ఎమ్మెల్యే పరిటాల సునీతకు విద్యార్థినులు, ఉపాధ్యాయసిబ్బంది, స్థానిక కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా విద్యార్థినులకు ట్రంకు పెట్టెలు, దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంజేపీ స్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యవస్థలను అడ్డం పెట్టుకుని వైసిపి నేతలను వేదిస్తున్న కూటమి ప్రభుత్వం

- మద్యం వ్యాపారంతో ప్రజా దోపిడి - 4న జరిగే వెన్నుపోటు దినోత్సవం విజయవంతం చేద్దాం
- వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, జూన్ 1 ప్రభాతవార్త రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవస్థలను అడ్డం పెట్టుకుని వైసిపి శ్రేణులపై వేదింపులకు పాల్పడుతోందని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో జూన్ 4న నిర్వహించనున్న వెన్నుపోటుదినం కార్యక్రమంపై జిల్లా పరిశీలకులు నరేష్‌రెడ్డితో కలిసి పార్టీ నేతలతో ఆదివారం నగరంలోని ఓ ప్రైవేట్ కళ్యాణ మండపంలో సన్నద్ధక సమావేబూన్ని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిశీలకులు నరేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. వైసిపి పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమం, అభివృద్ధి, గడప వద్దకే అందించారన్నారు. గత ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వైసిపి కంటే రెట్టింపు సంక్షేమాన్ని అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఒక్క సంక్షేమ పథకాన్ని అభివృద్ధిని ప్రజలకు అందించలేకపోయారన్నారు. చంద్రబాబునాయుడు అంటే వెన్నుపోటుకి కేరాఫ్ అడ్రస్ అని విమర్శించారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం వ్యాపారం పేరిట ప్రజా దోపిడికి పాల్పడుతోందని విమర్శించారు. ఈ ఏడాదిపాలనలో అభివృద్ధి అన్నది కనిపించడం లేదన్నారు. తొలి సంతకానికి దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వన్నెతెస్తే అందుకు భిన్నంగా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయకుండా తొలిసంతకానికే వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. ఏడాది పాలనలో అరాచకాలతో నిండిపోయిందని ప్రశ్నించే గొంతులను నొక్కేందుకు అక్రమ కేసులు బనాయిస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై జూన్ 4న అనంతపురం నగరంలోని చెన్నకేశవ దేవాలయం వద్ద నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహించనున్న వెన్నుపోటు దినం నిరసన ర్యాలీలో పెద్ద ఎత్తున వైసిపి శ్రేణులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

పోస్టర్‌ను విడుదల చేస్తున్న అనంత, జిల్లా పరిశీలకులు సురేష్‌రెడ్డి

టిడిపి కార్యకర్తలకు కూడా బెల్ట్‌షాపులు మినహా ఇచ్చిందేమీ లేదు..

- బ్రాంది షాపులన్నీ ఎంఎల్ఎలవే..సీసాకు పది రూపాయాలు కమిషన్ పెట్టుకున్నారు
- జగన్ మీద తప్పుడు కేసులు పెట్టి బయట తిరగగలుగుతారా..?
- రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ధ్వజం

అనంతపురం, జూన్ 1 ప్రభాతవార్త బ్యూరో మద్యం షాపులన్నీ టిడిపి ఎమ్మెల్యేలవే అని, మద్యం షాపుల్లో సీసాకు 10 రూపాయలు చొప్పున కమిషన్లు పెట్టుకున్నారని, బెల్ట్ షాపులు మాత్రం టిడిపి కార్యకర్తలు ఇచ్చారని రాప్తాడు మాజి ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తీవ్రస్థాయిలో ఆరోపించారు. వైసిపి కార్యకర్తలు, నాయకులను వేధించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన కొనసాగుతోందని, రాష్ట్రంలో లోకేష్ రెడ్ బుక్కును అమలు చేస్తూ పోతే వైసీపీ కార్యకర్తలు కూడా ఎక్కడికక్కడ బుక్కులు రాసుకుంటారని ఆయన హెచ్చరించారు. వైఎస్సార్‌సిపి అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ఈనెల 4న రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టే వెన్నుపోటు దినంను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇందుకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆదివారం జిల్లాలోని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ..ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసగించారనే బాధ, వెన్నుపోటుకు గురవుతున్నామని భావిస్తున్న తరుణంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెన్నుపోటుదినంకు పిలుపునిచ్చారన్నారు. ఆరోజు రాప్తాడులో నియోజకవర్గ వ్యాప్తంగా బాధితులు, ప్రజలను కలుపుకొని కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు. అమ్మ ఒడి, ఆసరా, రైతు భరోసా, చేయూత, నేతన్ననేస్తం తదితర పథకాలతో లబ్ది పొందిన వారు రాప్తాడు నియోజకవర్గంలో వేలాదిమంది ఉన్నారు. వారికి ఈరోజు ఎలాంటి దిక్కూలేకుండా పోయింది. జగన్ ఉన్న సమయంలో ప్రతినెలా ఏదో ఒక పథకం ద్వారా డబ్బులు వచ్చేవి, కుటుంబ అవసరాలు జరిగేవి, వ్యవసాయం భారం అయ్యేదికాదు. నేతన్నలకు ఊతం ఇచ్చారన్నారు. మహిళలకు సాధికారత చూపించారని, విద్యార్థులకు ఉన్నత చదువులు ఉచితంగా చదివించారన్నారు. అలాంటి జగన్‌ను చేజేతులా పోగొట్టుకుని ఈరోజు బాధపడుతున్నామని ప్రజలు చెబుతున్నారన్నారు. ఈ రోజు వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ అయిన చంద్రబాబు ప్రభుత్వంలో ప్రజలు పథకాల కోసం ఎదురుచూస్తున్నారు. గతేడాది కాలంలో రాష్ట్రంలో 390 మంది వైఎస్సార్‌సిపి నాయకులు, కార్యకర్తలను హత్య చేశాంని పేర్కొన్నారు. మరో 376 మందిపై హత్యాయత్నాలు చేశారన్నారు. అరాచకంగా బీహార్‌ను తలదన్నేలా పరిపాలన సాగుతోందంటూ డిల్లీలో కూడా గళం ఇప్పే పరిస్థితి దాపురించిందన్నారు. వైఎస్సార్‌సిపి కార్యకర్తలపై 2466 అక్రమ కేసులు బనాయించి, అలాగే 500 మందిని జైల్లో పెట్టారన్నారు. 440 మంది సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి, వీరిలో 79 మందిని జైళ్లకు పంపారని, మొన్న జరిగిన దగానాడులో వికాటహాసాలతో లోకేష్ బాబు ఇవే చెప్పాడన్నారు. అదేదో పెద్ద పాలేగాడు అనుకుంటున్నాడు. మా జగన్ మనసున్న మారాజు కాబట్టి ఆరోజు మాలాంటివారి చేతులు కూడా కట్టేశాడన్నారు. శాంతిభద్రతల కాపాడే విషయంలో పారదర్శకత పాటించాలంటూ ఐపీఎస్‌లకు చాలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారన్నారు. మేమంతా ఆయన అడుగుజాడల్లోనే వెళ్లామన్నారు. మీరు చేసిన పైబర్‌నెట్, లిక్కర్ నేరాలు, స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం, అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డు స్కాం, ఐటీ అసైన్డ్‌మెంట్, స్యాండ్ మైనింగ్ స్కాంల గురించి ప్రజలు మరిచిపోవాల, సంబంధిత విచారణ ఏజెన్సీలు మరిచిపోవాలని మా ప్రభుత్వంపై దుమ్మెత్తిపోసే కార్యక్రమం చేస్తున్నారు. తప్పుడు ప్రచారం చేస్తున్నారు.మా ప్రభుత్వంలో పెద్దొళ్ల జేబుల్లోకి డబ్బులు పోలేదు. కాబట్టే మేము ఓడిపోయాం. పేదల జేబుల్లోకి పోయాయి. మేము కాని, మా కార్యకర్తలను కాని సంపాదించుకునే మార్గాలు లేకపోయాయి. జగన్ ప్రతి రూపాయికి లెక్కలు కట్టి ఖర్చు చేశారు. రాష్ట్ర ఖజానాకు తూట్లు పడకుండా కాపాడారని, మీరు చేస్తోంది ఈరోజు శాండ్ మాఫియా, ల్యాండ్ మాఫి, లిక్కర్ మాఫియా, అమరావతి భూ మాఫియా నడుస్తున్నాయన్నారు. టిడిపి కార్యకర్తలకు కూడా బెల్ట్‌షాపులు మినహా ఇచ్చిందేమీ లేదు. ఎమ్మెల్యే బ్రాంది షాపుల్లో సీసాకు పది రూపాయలు, చికెన్‌సెంటర్లలో కేజీ చికెన్‌కు పది రూపాయల కమిషన్ పెట్టుకున్నారన్నారు.

ఇసుక అడ్డుగోలు దోపిడి. ప్రజల జేబులకు చిల్లులు పెట్టి మీ జేబులు నింపుకుంటున్నారంటే మంత్రులు, ఎమ్మెల్యేలు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులందరూ ఆయన కొడుకు వద్దకు వెళ్లాలి. కాపులకు, అభిమానులకు పవన్‌కళ్యాణ్ వెన్నుపోటు పొడిస్తే, ఆయనకు చంద్రబాబు వెన్నుపోటు పొడిచాడని ఎద్దేవా చేశారు. శాశ్వతంగా సమాధయ్యేందుకు సిద్ధంగా ఉండండి..లింగమయ్య హత్య జరిగిన తర్వాత ఆయన కుటుంబాన్ని పరామర్శించేందుకు జగన్ వస్తే...ఆసమయంలో పోలీసుల భద్రతా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు మాపై నిందలు వేశారు. జగన్ భద్రత కంటే కూడా అక్కడికి వచ్చే అభిమానులను అడ్డుకునేందుకే పోలీసులు డ్యూటీలు చేశారు. చివరకు నేనే మైకు తీసుకుని కంట్రోల్ చేసే ప్రయత్నం చేశాను. మొత్తం మీద జగన్మోహన్ రెడ్డి హత్యకు కుట్ర చేశారు. ఆయనను హెలికాప్టర్ నుంచి దిగనీయమని ఒకామె చెబుతోంది. ఇళ్లల్లోకి దూరి కొట్టిచ్చుకునే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి. జెడ్పి చైర్మన్, ఎంపిపి కార్యాలయాల్లో జగనన్న ఫొటో కనిపించకూడదు. జగనన్న ఫొటో చూస్తేనే పోసుకుంటున్నాంన్నారు. రేపొద్దున జగన్ సైనికులు చేపట్టే కవాతు ఎలా ఉంటుందో ఊహించుకోండి. రెడ్‌బుక్‌లో లోకేష్ రాసిందొచ్చు. ఇక్కడ ప్రతి కార్యకర్త ఒక బుక్ రాసుకుంటాడు జాగ్రత్త.



పోస్టర్లను విడుదల చేస్తున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

రేషన్ పంపిణీపై నిఘా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం

-అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ -చౌక దుకాణాల ద్వారా పారదర్శకంగా నిత్యావసర సరుకుల పంపిణీ -జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

రేషన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్, జూన్ 1 ప్రభాతవార్త రేషన్ పంపిణీపై ఒక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం అనంతపురం నగరంలో పాత విధానంలో రేషన్ పంపిణీని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, తదితరులు ప్రారంభించారు. నగరంలోని 91, 96, 38 చౌక దుకాణాల్లో సరుకుల పంపిణీని ప్రారంభించారు. వృద్ధులకు ఇంటి వద్దకే వెళ్లి ఎమ్మెల్యే రేషన్ అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ పేద ప్రజలకు అందించే బియ్యం పక్కదారిపట్టిస్తే కఠినచర్యలు తప్పవన్నారు. గత ఐదేళ్లలో ఇంటివద్దకే రేషన్ అంటూ 1600 కోట్ల దోపిడీకి తెర లేపారన్నారు. ఎక్కడా ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేసిన దాఖలాలు లేవన్నారు. రేషన్‌బియ్యం అందకఎన్నో కుటుంబాలు ఇబ్బందులు పడ్డాయని, అందుకే పాత విధానాన్ని మళ్లీ తీసుకొచ్చామన్నారు. నెలలో 15 రోజులపాటు 2పూటలా రేషన్‌పంపిణీ వుంటుందని, దివ్యాంగులు, 65 ఏళ్ల పైబడిన వారికి ఇంటి వద్దే రేషన్‌ఇస్తారన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను మళ్ళీ గాడిలో పెట్టేందుకు.ఇకపై రేషన్ దుకాణాల ద్వారానే రేషన్‌సరుకులు అందిస్తామన్నారు. ఎవరైనా రేషన్ ఇవ్వకుండా పదేపదే తిప్పుకున్నా, తూకాల్లో మోసాలకు పాల్పడినా, రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు వుంటాయన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే ప్రజలు ఫిర్యాదు చేయాలని, ఈ ప్రభుత్వంలో అక్రమాలకు, అవినీతికి తావులేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ మాట్లాడుతూ చౌక దుకాణాల ద్వారా పారదర్శకంగా నిత్యావసర సరుకుల పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించి నిత్యావసర సరుకులు ఎండియు వాహనాల ద్వారా పంపిణీ నిలిపివేయబడిందన్నారు. జూన్ 1 నుండి ప్రతినెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు కార్డుదారులకు నిత్యావసర సరుకులు చౌక ధరల దుకాణాల ద్వారా మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా కార్డుదారులకు నిత్యావసర సరుకులు తీసుకొనే సమయంలో వేలిముద్రలు పడకపోయినట్లు అయితే అటువంటి కార్డుదారులకు విఆర్ఓ బయోమెట్రిక్ ద్వారా సరుకులు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన నిర్ణీత సమయములో చౌక దుకాణ డీలర్లు ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మరియు సాయంత్రం 4 నుండి రాత్రి 8 గంటల వరకు కార్డుదారులకు అందుబాటులో వుంది సరుకులు ఇవ్వాలన్నారు. జిల్లాలో 6,60,330 తెల్లకార్డులు ఉండగా, కుటుంబసభ్యుల సంఖ్య 20,11, 076 ఉండగా, 11147.560 మెట్రిక్ టన్నులు బియ్యం కేటాయింపు చేయడం జరిగిందని, నెలకు ప్రభుత్వానికి 51,27,87,760 రూపాయలు వ్యయమవుతుందన్నారు. అన్ని చౌక ధరల దుకాణాలలో క్యూర్ కోడ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటి ద్వారా లబ్ధిదారుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరుగుతుందని, దాని ద్వారా ప్రతి ఎఫ్.పి షాపు డీలర్ యొక్క పనితీరును పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

యూపీ మహిళపై అత్యాచారయత్నం

హిందూపురం జూన్ 1 ప్రభాతవార్త

స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని ముక్కిడిపేటలో పొట్టకూటి కోసం ఉత్తరప్రదేశ్ నుంచి ఇక్కడికి వలస వచ్చిన మహిళ పై ఓ కామాంధుడు అత్యాచారయత్నం చేశాడు. ఆదివారం తెల్లవారుజామున సంఘటన చోటుచేసుకుంది. కొంతకాలం కిందట ఉత్తరప్రదేశ్ నుంచి కుటుంబ సమేతంగా హిందూపురం పట్టణానికి వచ్చి అద్దె ఇంట్లో ఉంటూ వస్త్ర వ్యాపారాలు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఈ ఇంటికి సమీపంలోనే ఉన్న మరో సామాజిక వర్గానికి చెందిన దుర్మార్గుడు మహిళపై కన్నేశాడు. మహిళ ఒంటరిగా గదిలో ఉన్న విషయం కిటికీ ద్వారా పసిగట్టిన అతను బలవంతంగా ఇంట్లోకి ప్రవేశించి అత్యాచారం చేయబోయాడు. ఆమె కేకలు వేయడంతో ఇతర గదిలో ఉన్న కుటుంబ సభ్యులు అప్రమత్తమై అక్కడికి చేరుకుని ఆ దుండగుడిని ఓ గదిలోకి తోసి గడియ పెట్టి పోలీసులకు సమాచారం అందించారు. తదుపరి వన్ టౌన్ పోలీసులు అతడిని అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించారు. సమాచారం తెలుసుకున్న హిందూ సంఘాల ప్రతినిధులు చారుకీర్తి, సురువు రామాంజనేయులు, నిమ్మకాయల రాము, వెంకటేష్, ప్రకాష్ తదితరులు స్టేషన్ వెళ్లి బాధితులకు అండగా నిలిచారు. కామాంధుడుపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఐ రాజగోపాల్ నాయుడు ను కలిసి విజ్ఞప్తి చేశారు.

ఎఫ్.పి. షాపులు పునః ప్రారంభం హాజరైన టిడిపి నాయకులు

హిందూపురం టౌన్ జూన్ 1 ప్రభాతవార్త

పంపిణీ ప్రారంభిస్తున్న చైర్మన్ రమేష్

ప్రభుత్వ చౌక ధాన్యపు షాపుల్లో లబ్ధిదారులకు రేషన్ తదితర వాటిని పంపిణీ చేసే పాత విధానాన్ని అమలు చేసే ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం తిరిగి ప్రారంభించగా అధికార పార్టీకి చెందిన నాయకులు ఈ కార్యక్రమాన్ని హిందూపురంలో కూడా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ రమేష్, ఎమ్మెల్యే పిఏలు వీరయ్య, శ్రీనివాసరావు పలు ప్రాంతాల్లో రేషన్ షాపులను ప్రారంభించి లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పిఏ బాలాజీ, నాయకులు మంగేష్, ప్రెస్ వెంకటేష్, డిప్యూటీ తాసిల్దార్ మైనుద్దీన్, ఆయా ప్రాంతాల మున్సిపల్ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

రిబ్బన్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే పిఏ వీరయ్య

పాదయాత్రకు పోలీసులు సహకరించండి వైసీపీ నాయకులు

వినతి పత్రం అందిస్తున్న వైసిపి నాయకులు

బ్రహ్మసముద్రం జూన్ 1 ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ పార్లమెంట్ సభ్యులు కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గం సమన్వయకర్త తలారి రంగయ్య ఆధ్వర్యంలో ఆర్టిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించకపోవడం. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కి పాటుపడుతున్న ఆర్టీటీ సంస్థ ను రక్షించుకోవడానికి తలారి రంగయ్య కళ్యాణదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా సేవ్ ఆర్టీటీ పాదయాత్ర ను చేపట్టనున్నారు , కళ్యాణదుర్గం నియోజకవర్గం ప్రజల యొక్క సహకారంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కళ్ళు తెరిపించడానికి ఈ పాదయాత్ర మైక్ పెర్మిషన్ , పాదయాత్రకు అనుమతి అదేవిధంగా తగిన పోలీసు బందోబస్తు కూడా ఇవ్వాలని బ్రహ్మసముద్రం ఎస్సై నరేంద్ర కుమార్ ను మర్యాద పూర్వకంగా, కలసి మండల నాయకులు,వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమనికి మండలం వైస్సార్ సీపీ సీనియర్ నాయకులు శతదితరులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అప్పుల బాధ తాళలేక యువరైతు ఆత్మహత్య

బ్రహ్మసముద్రం జూన్ 1 ప్రభాతవార్త

బోయ నాగరాజ్ ఫైల్ ఫోటో

బ్రహ్మసముద్రం మండలం పడమటి కోడి పల్లి పంచాయతీ బొబ్బర్లపల్లి గ్రామంలో బోయ నాగరాజు 35 శనివారం రాత్రి తన ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు పోలీసుల వివరాల మేరకు తనకున్న 5 ఎకరాల పొలంలో వ్యవసాయం కోసం బోర్లు వేసి అప్పుల పాలైన యువరైతు నాగరాజు బలవన్మరణానికి పాల్పడినట్లు ఎస్సై నరేంద్ర కుమార్ తెలిపారు మృతుడు నాగరాజుకు ఇద్దరు కుమారులు ఒక కూతురు ఉన్నారు వ్యవసాయంలో నష్టాలపాలై అప్పులు తీసుకొని అప్పుల బాధ తాళలేక ఉరివేసుకొని చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

నేడు ఇంటర్ కళాశాలలు పునః ప్రారంభం

ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ పంపిణీ

కొత్తచెరువు జూన్ 1 ప్రభాతవార్త.

జూనియర్ కళాశాలలకు వేసవి సెలవులు ఆదివారంతో ముగిసాయి నేడు సోమవారం ఉదయం 9 గంటలకు నుంచి జూనియర్ కాలేజ్ లు పునః ప్రారంభం కానున్నాయ నీ డి ఐ ఈ ఓ సయ్యద్ మోల తెలిపారు సత్య సాయి జిల్లాలో మొత్తం 21 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ,10 ఆదర్శ పాఠశాలలు,30 కేజీబీవీ స్కూల్స్ కలవు జిల్లాలో రూల్డ్ బుక్స్ మరియు అన్ రూల్డ్ బుక్స్ టోటల్ 62160 , పీఎం శ్రీ 4032 మొత్తము 1,32384 సెకండ్ ఇయర్ ఇంటర్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకులు పాఠ్యపుస్తకాలు మరియు నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది సెకండ్ ఇయర్ తెలుగు మీడియం విద్యార్థులకు కొన్ని కళాశాలలకు మాత్రమే పంపిణీ చేయడం జరిగింది వీటిలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకం ద్వారా సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు రాత పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది కళాశాల పునః ప్రారంభం అనంతరం ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ పంపిణీ పంపిణీ చేయడం జరుగుతుందని డిఐఈఓ తెలపారు.

వెన్నుపోటు దినం పోస్టర్లు విడుదల

పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

హిందూపురం జూన్ 1 ప్రభాతవార్త

ప్రస్తుత కూటమి ప్రభుత్వం సూపర్6 పథకాలతో ఆంధ్ర రాష్ట్ర ప్రజలను ముంచి మోసం చేసిందని నిరసనగా జూన్ 4 వ తేదిన భారీ ఎత్తున జన సమీకరణతో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే వెన్నుపోటు దినం హిందూపురంలో నిర్వహిస్తున్నట్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దీపిక వేణురెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఆ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఆదివారం పోస్టర్లు విడుదల చేశారు. పార్లమెంట్ పరిశీలకులు రమేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షరాలు ఉషశ్రీ చరణ్, మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డి, హిందూపురం రూరల్, లేపాక్షి, చిలమత్తూరు మండలాల కన్వీనర్లు సి. రాము, నిస్సార్, రామకృష్ణారెడ్డి, రాష్ట్ర కురుబ వర్కింగ్ ప్రెసిడెంట్ శివ, చిలమత్తూరు ఎంపీపీ పురుషోత్తం రెడ్డి, రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రెటరీ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నాగమణి, జిల్లా అధికార ప్రతినిధి శివశంకర్ రెడ్డి, జిల్లా బూత్ కమిటీ అధ్యక్షుడు లోకేష్ వాల్మీకి, జిల్లా కార్యదర్శులు తిప్పేరుధ్రయ్య, కొత్తపల్లి శ్రీనివాస రెడ్డి, మనేసముద్రం గిరి, దిలీప్, పలువురు కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

చదివిన పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా..

హిందూపురం టౌన్ జూన్ 1 ప్రభాతవార్త

రవీంద్రారెడ్డి

హిందూపురం మండలంలోని కిరికేర పంచాయతీ కె.బసవనపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా రవీంద్రారెడ్డి నియమితులయ్యారు. నక్కలపల్లి గ్రామానికి చెందిన రవీంద్రారెడ్డి ఇదే పాఠశాల లో 1981 వ సంవత్సరం 10 వ తరగతి వరకు విద్యనభ్యసించారు. తాను చదివిన పాఠశాలలోనే ప్రధానోపాధ్యాయుడుగా పనిచేసే అవకాశంరావడంఅదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. మండలంలోని అతి పెద్ద పాఠశాల మరియు క్లస్టర్ పరిధిలోని ఇతర ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నూతన సంస్కరణలు చిత్తశుద్ధితో అమలు చేస్తానని తెలిపారు.

నేడే కళాశాల పునః ప్రారంభం

డి. హిరేహాళ్, జూన్ 1, (ప్రభాతవార్త)

ప్రభుత్వం జూనియర్ కళాశాల ను సోమవారం ప్రారంభిస్తున్నట్లు ప్రధాన చార్యులు ఎం రాజగోపాల్ తెలిపారు. డి. హిరేహాళ్ మండల కేంద్రంలోని జూన్ రెండవతేదీన ప్రభుత్వ జూనియర్కళాశాల పునః ప్రారంభమవుతాయని మొదటి, ద్వితీయ సంవత్సరం తరగతులు జరుగుతాయని విద్యార్థులు విధిగా హాజరుకావాలని ఆయన తెలిపారు. రెండవ తేదీ నుంచి విద్యార్థులందరికీ మధ్యాహ్న భోజన పథకం అమలవుతుందని విద్యార్థినీ, విద్యార్థులు అందరూ కళాశాలకు హాజరుకావాలని ఆయన చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులు అత్తమ్మ పిల్లలను కళాశాలకు పప్పీల చర్యలు తీసుకోవాలని అధ్యాపకుల బృందం, ప్రధాన చార్యులు తల్లిదండ్రులకు సూచించారు. ప్రారంభం రోజు నుండే విద్యార్థుల బోధనకు సంబంధించిన పాఠ్యపుస్తకాలు ఇవ్వడం జరుగుతుందని ద్వితీయ సంవత్సరానికి ఏప్రిల్ నెలలోనే పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందని మొదటి సంవత్సరం అడ్మిషన్స్ తోపాటు తరగతులకూడా ప్రారంభమవుతాయన్నారు. అధ్యాపకులు గణిత అధ్యాపకుడు కే గంగాధర, పౌరశాస్త్రాధ్యాపకులు హుస్సేన్, బోటనీ అధ్యాపకులు రామాంజనేయులు ఇతర సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు.

కొత్తచెరువు బాయ్స్ హై స్కూల్ హెచ్ఎంగా సంద్ర గోపాల్

కొత్తచెరువు జూన్ 1 ప్రభాతవార్త.

బాయ్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరిస్తున్న సంద్ర గోపాల్

విద్యాశాఖ సాధారణ బదిలీల్లో భాగంగా ఆదివారం కొత్తచెరువు బాయ్స్ హై స్కూల్ హెచ్ఎంగా సంద్ర గోపాల్ బాధ్యతలు స్వీకరించారు ఆయన గోరంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గా పనిచేస్తూ కొత్తచెరువుకు బదిలీ ,కావడం జరిగింది ఇక్కడ పనిచేస్తున్న సి ఎల్ వాణి గుత్తి మండలం చెట్నపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యారు బదిలీపై వచ్చిన ప్రధానో ఉపాధ్యాయులు గోపాల్ కి పలువురు విశ్రాంత ఉపాధ్యాయులు స్కూల్ సిబ్బంది పూలమాలలు వేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ఈస్కూల్ నందు గణితశాస్త్రం ఉపాధ్యాయనిగా పనిచేశాను. పాఠశాల పరిశుభ్రతను కాపాడుతూ విద్యార్థులను సరైన క్రమశిక్షణలో ఉంచుతూ ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకొని వచ్చే విద్యా సంవత్సరం పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు వచ్చేలా తన వంతు కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో ఏసి లాజర్,రిటైర్డ్ ఉపాధ్యాయులు బి.రామకృష్ణయ్య వెంగన్న పాఠశాల సిబ్బంది విశ్వేశ్వర రావు ఖాదర్ వలీ, ఈర్షాద్ వలీ వెంకట శవారెడ్డి రంగారెడ్డి యల్.వెంకట రమణ జె ఎ .కంచనమ్మ స్కూల్ కమిటి చైర్మన్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

యువకునిపై కొడవలితో దాడి

చిలమత్తూరు, జూన్ 1 ప్రభాతవార్త

గాయపడిన అరుణ్‌కుమార్

మండలంలోని కొడికొండ చెక్‌పోస్టు వద్ద హిందూపురం వైపు వెళ్లేందుకు సిద్ధంగా వున్న బస్సు ఎక్క బోతున్న అరుణ్‌కుమార్ అనే యువకునిపై వెనుకవైపు నుండి కొడవలితో దాడి చేసిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా వున్నాయి. మొరంపల్లికి చెందిన అరుణ్‌కుమార్ అదే గ్రామానికి చెందిన క్రిష్టప్పకు పాత కక్షలు వున్నాయని ప్రాథమికంగా తెలిసినట్లు పోలీసులు తెలిపారు. క్రిష్టప్ప కుమారుడు కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ ప్రమాదానికి కారణం అరుణ్‌కుమార్ అనే అనుమానం క్రిష్టప్పకు వుండేదని దీంతో ఇరువురి మధ్య పాత పక్షలు వుండేవన్నారు. ఈ పాతకక్షల నేపథ్యంలో ఆదివారం క్రిష్టప్ప కొడవలితో వెనుక వైపు నుండి అరుణ్‌కుమార్‌ను నరికేందుకు ప్రయత్నం చేశాడు. కొడవలి దెబ్బ తలకు తగలడంతో తీవ్రంగా రక్త స్రావం అయింది. దీంతో గాయపడిన అరుణ్‌కుమార్‌ను అంబులెన్స్‌లో హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

చంద్రబాబు ప్రభుత్వ మోసాన్ని ఎత్తిచూపడానికే 4న 'వెన్నుపోటు దినం'

- కడప మహానాడులో సమీక్ష చేసుకొని ప్రజలకు క్షమాపణ చెప్పకుండా మభ్యపెట్టారు
- కేంద్రం రాజకీయాల్లో కీలకంగా ఉండి కూడా విభజన హామీలను నేటికీ సాధించుకోలేదు
- విలేఖరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి
- రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ఏడాది పాలనతో ప్రజలు విసుగెత్తి పోతున్నారని విమర్శ

ఉరవకొండ, జూన్ 1 ప్రభాతవార్త

వెన్నుపోటు దినం పోస్టర్లను విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఉరవకొండ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి, పార్టీ నాయకులు

అధికారంలోకి రాగానే సూపర్-6 హామీలను అమలు చేస్తానని నమ్మించి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కి అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా బేల మాటలు మాట్లాడుతూ కాలం వెళ్లదీస్తున్న చంద్రబాబు ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాన్ని వెన్నుపోటును ఎత్తిచూపుతూ ఎండగట్టడానికి ఈనెల 4వ తేదీన వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో 'వెన్నుపోటు దినం' నిర్వహిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఉరవకొండ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. ర్యాలీ నిర్వహించి తహశీల్దార్‌కు వినతిపత్రం అందించడం జరుగుతుందని పార్టీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. పట్టణంలోని స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యక్రమంలో ఆదివారం ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వెన్నుపోటు దినం పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ కడపలో నిర్వహించిన టీడీపీ మహానాడులో తన ఏడాది పాలనపై నిజాయితీగా సమీక్ష చేసుకొని హామీలను అమలు పర్చనందుకుగాను ప్రజలకు క్షమాపణ చెప్పాల్సిందిపోయి ప్రజలను మభ్యపెట్టే రీతిలో నిర్వహించారని ఎద్దేవా చేశారు. జగన్‌కు అడ్డాగా ఉన్న కడపలో మహానాడు పెట్టి జయప్రదం చేయడమే గొప్ప విషయంగా ప్రచారం చేసుకున్నారని విమర్శించారు. చంద్రబాబు ఎప్పటి లాగనే రాయలసీమకు అది చేస్తా ఇది చేస్తానంటూ పాత పాటే పాడారని చంద్రబాబు ఉపన్యాసంలో గ్లోబల్ ప్రచారం తప్ప కొత్తదనం ఏమీ లేదన్నారు. రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి కూడా రాష్ట్రంలో జరిగిన ప్రతి కార్యక్రమాన్ని తానే చేసినట్టు చెప్పుకోవడం ఆయనకే చెల్లిందని వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. కేంద్ర రాజకీయాల్లో చాలా ప్రధానమైన స్థానంలో ఉన్నప్పటికీ కేంద్రమే టీడీపీ ఎంపీల సంఖ్యా బలంపై ఆధారపడి ఉన్నప్పటికీ విభజన హామీలను సాధించలేదని కేంద్రాన్ని, ప్రధాని మోడీను హెచ్చరించే విధంగా ఒక్క మాట కూడా మాట్లాడటం లేదన్నారు. అమరావతిని 2 లక్షల కోట్ల రూపాయలతో నిర్మిస్తానంటున్న చంద్రబాబు ఇతర ప్రాంతాల అభివృద్ధికి నిధులు ఎక్కడి నుంచి తెస్తారో చెప్పాలని ప్రశ్నించారు. ముఖ్యంగా రాయలసీమ గురించి మాట్లాడే అర్హత చంద్రబాబుకు లేదన్నారు. పూటకో మాట మాట్లాడే చంద్రబాబును ప్రజలు విశ్వసించడం లేదని ముఖ్యంగా అడవాళ్లు ఛీ కొడుతున్నారన్నారు. టీడీపీ రెండోసారి అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదని అందుకే చంద్రబాబు వైకుంఠపాళి అని మాట్లాడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో రైతాంగం గిట్టుబాటు ధర, విత్తనాలు, ఎరువులు, ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ లేక తీవ్ర నిరాశ నిస్పృహలతో ఉన్నారని ఉపాధిహామీ బకాయిలు ప్రభుత్వం చెల్లించడంలేదన్నారు. రాష్ట్రంలో సంపద సృష్టి, ఆదాయ వృద్ధి లేదని, జీఎస్టీ, అమ్మకం పన్ను తగ్గిపోయిందని కాగ్ చెప్పిందన్నారు. ప్రజలపై విద్యుత్ భారం మోపి మద్యంతో ప్రజలను దోపిడి చేస్తున్నారని, ఆరోగ్యశ్రీను నిర్వీర్యం చేశారని, కమీషన్లు దండుకోవడంలో చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్ అని విమర్శిచారు. ఈ సమావేశంలో ఎంపీపీ ఎం.నరసింహులు, వైఎస్సార్‌సీపీ పట్టణ, రూరల్ మండల అధ్యక్షులు ఈడిగ ప్రసాద్, రాయంపల్లి ఎర్రిస్వామిరెడ్డి, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, నాయకులు సి.పి.వీరన్న, బి.యోగేంద్రరెడ్డి, జగదీష్, జోగి వెంకటేష్, కె.గోవిందు, ఎం.బసవరాజు, ఏ.సి.ఎర్రిస్వామి, సుద్దల వెంకటేశ్వర్లు, ఎస్.తిప్పయ్య, గోవిందునాయక్, బి.ఆసీఫ్, బషీర్, కమ్మటి రామాంజినేయులు, చిన్నముష్టూరు బాబు, ధనుంజయ, ఎర్రిస్వామి, వడ్డే అంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

కేసిఎల్ 2 క్రికెట్ టోర్నమెంట్ విజేత సోమలాపురం జట్టు

కాలవ భరత్ చేతుల మీదుగా కప్ అందజేత

క్రికెట్ విజేత టీంకు కప్ అందజేస్తున్న కాలవ భరత్

డి.హిరేహాళ్, జూన్ 1 (ప్రభాతవార్త)

కాలవ క్రికెట్ లీగ్ పోటీల్లో గెలుపొందిన సోమలాపురం టికెట్ బృందంకు ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్ చేతుల మీదుగా ట్రోఫీ అందజేశారు. ఆదివారం డి. హిరేహాళ్ మండల కేంద్రంలో జరుగిన మండల స్థాయి కే సి ఎల్ 2 క్రికెట్ టోర్నమెంట్లో సోమలాపురం, మురిడి జట్లు మధ్య జరిగిన ఫైనల్ జరిగింది. ఈ మ్యాచ్లో మొదట బ్యాటింగ్ చేసిన మురిడి జట్టు 9ఓవర్లకు 49పరుగులు చేసి ఆలౌట్ కాగా తర్వాత బ్యాటింగ్ ప్రారంభించిన సోమలాపురం జట్టు 9వికెట్ల తేడాతో అద్భుత ప్రతిభ కనబరిచి గొప్ప విజయం సాధించి కే సి ఎల్ 2 కప్ కైవసం చేసుకుంది. ఫైనల్ మ్యాచుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కాలవ భరత్ కప్ ను విజయం సాధించిన జట్టుకు అందించి అభినందనలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని యువత లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే ఆటల పోటీలను నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు.

జిల్లా కలెక్టర్ రాకతో మరమ్మతులకు నోచుకున్న ప్రధాన రహదారి

గుత్తి, జూన్ 1 ప్రభాతవార్త

రోడ్డుకు మరమ్మతులు చేస్తున్న దృశ్యం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ గుత్తికి వస్తున్న నేపథ్యంలో మున్సిపల్ అధికారులు హడావుడిగా రహదారి మరమత్తుల పనులను చేపట్టారు. గతంలో 2005లో అప్పటి సర్పంచు హుస్సేన్‌పీరా ఆధ్వర్యంలో చర్చి వరకు తారు రోడ్డు వేశారు. అప్పటి నుండి ఇప్పటిదాకా ఎలాంటి మరమ్మతులు చేయకపోవడంతో రద్దీగా వుండే ఆ ప్రాంతంలో గోతుల వల్ల వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ గుత్తి కోటపై జరగనున్న యోగ డే, ప్రజా సమస్యల పరిష్కారం వేదికకు హాజరవుతున్నారు. దీంతో మున్సిపల్ అధికారుల్లో హడావుడి నెలకొంది. చైర్‌పర్సన్ వన్నూరుబీ, కమీషనర్ జబ్బార్‌మియాల ఆధ్వర్యంలో యుద్ధ ప్రాతిపదికన గోతులను తారుతో పూర్తి వేయిస్తున్నారు. మున్సిపల్ డిఇ హేమచంద్ర దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తూ గోతులను పూడ్చి వేయిస్తున్నారు. నెలకో దఫా జిల్లాస్థాయి అధికారులు మున్సిపాలిటీలో పర్యటిస్తే అన్ని రోడ్లు బాగుపడతాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రజలకు కొంతమేర ఉపశమనం కలగనుంది. రోడ్డు మరమ్మతు పనులను మాజీ సర్పంచు హుస్సేన్‌పీరా, టిడిపి కన్వీనర్ ఎంకె చౌదరి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు శీనా, తదితరులు పర్యవేక్షించారు.

సర్వర్ లేక మొరాయించిన ఈ పాస్ మిషన్లు

-నిరాశతో వెనుతిరిగిన రేషన్ కార్డుదారులు

-ఎట్టకేలకు 5 గంటలకు సర్వర్ పునరుద్ధరణ

గుత్తి, జూన్ 1 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎండియు వ్యవస్థను రద్దుచేసి, ఎఫ్‌పి షాప్ దుకాణాల్లోనే రేషన్ కార్డు వినియోగదారులకు నిత్యావసర వస్తువులు అందించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో తొలిరోజు ఆదివారం కేవలం 10 నిమిషాలు మాత్రమే సర్వర్ పని చేయడంతో డీలర్లు రేషన్ అందించగలిగారు. తదుపరి మున్సిపాలిటీతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో 9 గంటల నుండి సర్వర్ మొరాయించడంతో వినియోగదారులకు సేవలు స్తంభించిపోయాయి. దీంతో పలు రేషన్ కార్డుదారులు స్టోర్ల వద్దకు వచ్చి ఈ పాస్ మిషన్లు పనిచేయకపోవడంతో నిరాశగా వెను తిరిగారు. ఎండియు వ్యవస్థను తొలగించి నూతనంగా డీలర్ల వ్యవస్థ ఏర్పాటు చేస్తూ, ఈపాస్ మిషన్లలో నూతనంగా చేసిన వెర్షన్ టెక్నాలజీ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాకపోవడంతో ఈ సమస్య ఉత్పన్నమైనట్లు తెలుస్తోంది. ఎట్టకేలకు అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుని సర్వర్ పునరుద్ధరించడంతో సాయంత్రం 5 గంటల నుండి నిత్యావసర వస్తువుల సరఫరా సజావుగా కొనసాగింది.

మంత్రి సవితమ్మ చొరవతో నేత కార్మికునికి సిఎం రిలీఫ్ ఫండ్ సాయం

-మంత్రి సవితమ్మ చొరవతో చౌడేశ్వరికాలనీ అంబే తిప్పన్నకు రూ.1.71 లక్షలు మంజూరు

గోరంట్ల, జూన్ 1 ప్రభాతవార్త

చెక్కును అందచేస్తున్న మంత్రి సవితమ్మ

గోరంట్ల పట్టణంలోని వీవర్స్ నివాస ప్రాంతమైన చౌడేశ్వరి కాలనీకి చెందిన అంబే తిప్పన్నకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 1.71 లక్షల రూపాయల చెక్కును రాష్ట్ర బిసి సంక్షేమ శాఖామంత్రి సవితమ్మ చేతుల మీదుగా అందచేశారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్త నేత కార్మికుడు అంబే తిప్పన్న ఇటీవల అనారోగ్యానికి గురై బెంగళూరు ఆసుపత్రిలో చికిత్స నిర్వహించుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో స్థానిక టిడిపి సీనియర్ నాయకులు గోల్డ్‌షాప్ యజమాని నిమ్మల శ్రీధర్ అభ్యర్థన మేరకు స్పందించిన మంత్రి సవితమ్మ ప్రత్యేక చొరవ తీసుకొని ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి బాధిత అంబే తిప్పన్నకు నిధులు మంజూరు అయ్యేలా కృషి చేశారు. ఈ సందర్భంగా ఆదివారం పెనుకొండ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గోరంట్ల పట్టణ టిడిపి నాయకులు నిమ్మల శ్రీధర్ సమక్షంలో బాధితులు తిప్పన్న, అనిత దంపతులకు మంత్రి సవితమ్మ సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందచేశారు.

గలిబిపల్లిలో ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

-విన్నర్స్‌గా నిలిచిన చోళసముద్రం జట్టు

లేపాక్షి, జూన్ 1 ప్రభాతవార్త



గెలుపొందిన చోళసముద్రం జట్టును అభినందిస్తున్న వైసిపి నాయకులు నారాయణస్వామి

మండలంలోని గలిబిపల్లి గ్రామంలో యువకులు, విద్యార్థుల ఆధ్వర్యంలో పది రోజుల పాటు జరిగిన క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. గత పది రోజులుగా జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌లో 12 జట్లు పాల్గొన్నాయి. టోర్నమెంట్ ఫైనల్ మ్యా

స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా చూడండి
- నాల్గవ రోజు ధర్నా కొనసాగింపులో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన ఇంగ్లీష్ ఉపాధ్యాయులు

అనంతపురం న్యూటౌన్, జూన్ 1 ప్రభాతవార్త

రెండు సంవత్సరాలుగా న్యాయపోరాటం చేసి హైకోర్టులో సానుకూలమైన తీర్పు వచ్చిన తర్వాత ప్రభుత్వం కూడా ఇంగ్లీష్ పదోన్నతులు ఇవ్వడానికి డీఈవోకి అనుమతి ఇచ్చిన తర్వాత డిఇఓ ఉమ్మడి అనంతపురం జిల్లాలో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ ఖాళీలు కేవలం 19 మాత్రమే ఉన్నాయని చెప్పడం పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న వారి ఆశలు నీరుగారిపోయేలా ఉన్నాయని ఉమ్మడి అనంతపురం జిల్లాలో సీనియర్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించి న్యాయం చేసే విధంగా చూడాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పదోన్నతుల జాబితా రూపొందించి 230 మందికి తాత్కాలిక స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ పదోన్నతులు ఇచ్చారు. ఆ విధంగా 2023 జనవరి 26వ తేదీ నుండి ఏప్రిల్ 30వ తేదీ వరకు 3 నెలలకు పైగా రూ. 2500 రూపాయలు అలవెన్స్‌తో పనిచేసినప్పటికీ 2025 డిఎస్సికి ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎస్ఏ ఇంగ్లీష్ పోస్టులు 103 కేటాయించారు. ఇది 30 కోటాకు మాత్రమే పదోన్నతులకు 70 కోటా కింద దాదాపుగా 233 ఖాళీలు రావలసి ఉన్నది వాటిని విద్యా శాఖ మంత్రి, పాఠశాల విద్యా కార్య దర్శి, డైరెక్టర్‌తో మాట్లాడి సమ స్యను పరిష్కారం చేసి పదోన్నతుల కోసం ఎదురు చూస్తున్న సీనియర్ ఎస్‌జిటిలకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేని కోరారు. ఈ కార్యక్రమంలో జి సూర్యుడు, జయపాల్ నాయుడు, శివ ప్రసాద్, వన్నారెడ్డి, జిలాన్ ఖాన్, వన్నారెడ్డి, చంద్ర, సూర్య నారాయణ, మల్ల రాజు, క్షీర లింగేశ్వర్, టిఎన్ యుఎస్ నాయకులు రామ లింగప్ప, ఈశ్వరయ్య తదితరులు ఏపీటీ ఎఫ్ 1938 రాష్ట్ర కార్యదర్శి వెంకట సుబ్బయ్య, ఆప్టా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దగ్గుపాటికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కలెక్టర్‌కు పలు సమస్యలపై అర్జీలు ఇచ్చిన అరవకూరు కమ్మూరు గ్రామస్తులు..

కూడేరు, జూన్ 1 ప్రభాతవార్త

కూడేరు మండలం కమ్మూరు గ్రామంలో రేషన్ దుకాణాన్ని తనిఖీ చేయడానికి వెళ్లిన కలెక్టర్‌కు అరవకూరు, కమ్మూరు గ్రామస్తులు పలు సమస్యలను వివరించి, అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ.. అరవకూరు చెరువుకు తూము రిపేరి, మరువ మరమ్మత్తులు, పిఎబిఆర్ కాలువ నుంచి చెరువుకు వెళ్లే కాలువకు పూడిక తీత పనులు చేయించాలి. హంద్రీనీవా కాలువ నుండి శింగంపల్లి చెరువు ద్వారా అరవకూరు చెరువులోకి వచ్చే కాలువకు పూడిక తీత మరమ్మతులు చేయాలి. అరవకూరు పొలాల్లోకి వెళ్లే కాలువలు మరమ్మతులు చేయాలి. ప్రధానంగా అరవకూరు పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించి ఒక స్కూలు బిల్డింగ్ ఏర్పాటు చేస్తే పిల్లలు చదువుకు ఇబ్బంది ఉండదని ప్రస్తుతం బిల్డింగ్ లేక విద్యార్థులు ఇరుకు గదుల్లో ఉన్నారని తెలిపారు. అలాగే గ్రామానికి స్మశానవాటిక సర్వే చేయించి చుట్టు కంచె ఏర్పాటు చేయాలని, గ్రామంలో సెల్ ఫోన్ టవర్ ఏర్పాటు చేయాలని అరవకూరు కమ్మూరు గ్రామ ప్రజలు అర్జీల ద్వారా కలెక్టర్‌కు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కేశవ నాయుడు, తహసీల్దార్ మహమ్మద్ బాషా, వీఆర్వో రామకృష్ణ గ్రామస్తులు మాజీ జడ్పీటీసీ రామచంద్ర, మాజీ సర్పంచ్ ఎర్రిస్వామి, అరవకూరు పుట్టా నరేష్, కమ్మూరు ఆయకట్టు మాజీ అధ్యక్షుడు ఈశ్వరయ్య, జిలాన్, రమేష్, నరసింహులు, నరేష్, అరవకూరు వెంకటేష్, సంగప్ప, శ్రీనివాసులు, శేఖర్, సుబ్బరాయుడు, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

: కలెక్టర్‌కు అర్జీలను అందజేస్తున్న అరవకూరు, కమ్మూరు గ్రామస్తులు

విద్యార్థులచే యోగ ప్రోటోకాల్ నిర్వహణ

అనంతపురం జూన్ 1 ప్రభాతవార్త

స్థానిక నగరపాలక సంస్థ వద్ద ఏర్పాటుచేసిన యోగా వేదిక దగ్గర విద్యార్థులచే అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రోటోకాల్ ను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ డాక్టర్ పావని, వివేకానంద యోగ కేంద్రం, యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ తరఫున ఏం. రాజశేఖర్ రెడ్డి, కృష్ణమాచారి, వై ఆంజనేయులు, దివాకర్, అన్నయ్య తది తరులు పాల్గొన్నారు. డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ యోగ వేదికను పట్టణ ప్రజలు ప్రోటోకాల్ నేర్చుకొనుటకు వినియోగించుకోవచ్చని తెలియ జేశారు. అంతర్జా తీయ యోగా దినోత్సవం వరకు యోగ వేదిక వద్ద ఉదయం 5:45 నుండి 6:45 వరకు వివేకానంద యువ కేంద్రంకు సంబంధించిన యోగా మాస్టర్ చే ప్రోటోకాల్ నేర్పబడును. విద్యార్థిని విద్యార్థులకు మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ పావని బహుమతులు అందజేశారు. నగరప్రజలు ఈ అవకాశం వినియోగించుకొనుటకు ఫోన్ నంబర్లు : 94417 34 555, 944 0288899 ను సంప్రదించాలని తెలియజేశారు.

యోగ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ కమిషనర్ డాక్టర్ పావని , తదితరులు

యోగ రోటకాల్ నిర్వహణలో పాల్గొన్న విద్యార్థులు

నషా ముక్త్ భారత అభియాన్‌పై అవగాహన కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, జూన్ 1 ప్రభాతవార్త

నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం అశోక్ నగర్‌లోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థలో, జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్‌ల సహకారంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు సున్నితమైన అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని వక్తలు పేర్కొన్నారు. డా.విశ్వ నాథ్‌రెడ్డి, మానసిక వైద్య నిపుణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, ప్రోగ్రాం ఆఫీసర్, మేర యువ భారత్ (నెహ్రూ యువ కేంద్ర సంఘ టన్(ఎన్‌వైకెఎస్), సుధాకర్, ప్రిన్సిపల్, పివి కెకె కాలేజ్ (ఎంబిఎ) పాల్గొని యువతకు విలువైన సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.

పోస్టర్లు విడుదల చేసి అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మోడల్ డిఎస్సీ ప్రశ్నపత్రం విడుదల
- 500 మంది హాజరు

అనంతపురం న్యూటౌన్, జూన్ 1 ప్రభాతవార్త

పిఆర్‌టియు ఎపి ఉమ్మడి జిల్లాల ఆధ్వర్యంలో ఈరోజు మోడల్ డియస్సి పరీక్ష అనంతపురం పట్టణంలోని తేజ జూనియర్ కాలేజీలో నిర్వహించారు. ఈ పరీక్షకు 500 మంది సెకండరీ గ్రేడ్, పాఠశాల సహాయకుల అభ్యర్థులు హాజరయ్యారు. ఈ డిఎస్సి పరీక్ష నిర్వహణ కార్యక్రమంలో పిఆర్‌టియు ఎపి ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.తిమ్మారెడ్డి, బి.రామ కృష్ణారెడ్డి, టి.చంద్రశేఖర్ రెడ్డి, పిఆర్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.విష్ణు వర్ధన్ రెడ్డి, పిఆర్‌టియు రాష్ట్ర కార్యదర్శులు ఎ. కేశవరెడ్డి, సి.రామకృ ష్ణారెడ్డి, పిఆర్‌టియు జిల్లా నాయకులు రంగారెడ్డి, శంకరరెడ్డి, తేజ జూని యర్ కాలేజీ ప్రిన్సిపాల్ ఉమా, బిఇడి కాలేజీ ప్రిన్సిపాల్ నాగభూషన్ రెడ్డి మున్నగు వారు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియచేశారు.

మోడల్ డిఎస్సీ ప్రశ్న పత్రం విడుదల చేస్తున్న దృశ్యం

బదిలీలలో అసంబద్ధ పాయింట్లు, స్పాజ్ పాయింట్ల వినియోగం

అనంతపురం న్యూటౌన్, జూన్ 1 ప్రభాతవార్త

ఎస్‌జిటి ప్రొవిజన్ సినియార్టిలో 8 సంవత్సల కన్నా అధికంగా వచ్చిన పాయింట్లు తొలగించాలని ఆప్టా నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ఆదివారం జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బదిలీలలో జిఓ మేరకు స్పాజ్ పాయింట్లు వినియోగించుకోవాలి, అసంబద్ధంగా జూనియర్ లెక్కింపు పద్ధతిని విరమించుకోవాలి, 2017లో జాయిన్ అయిన ఉపాధ్యాయులు పాఠశాలలో చేరిన తేదిని తప్పు గా నమోదు చేయుట గురించి తగు చర్య తీసుకోవాలి, జిల్లా వ్యాప్తంగా ఉన్న స్కూట్ ఉపాధ్యాయులు వివరములు బహిర్గతం చెయ్యాలని వారు కోరారు.

డిఇఓకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం
- జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి

శింగనమల, జూన్ 1 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి, గుమ్మేపల్లి గ్రామ పంచాయితీ సర్పంచు డేగల లలితమ్మ పేర్కొన్నారు. ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు గుమ్మేపల్లి గ్రామంలో డీలర్ డేగల సరోజా రేషన్ షాపులో రేషన్ పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి నెల 1వ తేది నుంచి 15వ తేది వరకు రేషన్ షాపుల ద్వారా ఉదయం 8 నుంచి 12, సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు రేషన్ షాపులు పనిచేస్తాయని, ఈ 15 రోజుల్లో అవకాశం ఉన్న సమయాల్లో రేషన్ తీసుకునే వెసులుబాటును ప్రజలకు కూటమి ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డేగల శ్రీనివాసులు, లక్ష్మిరెడ్డి, కురువ శేఖర్, బెస్త రంగనాయకులు, కురువ ప్రకాష్, శ్రీరాములు, వెంకటేష్, డేగల ఓబులేసు, దస్తగిరి, అంకన్న, డేగల మధు, హరీష్, కిరణ్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ రాష్ట్ర స్థాయి మోడల్ లాసెట్ విజయవంతం
- సాకే నరేష్

అనంతపురం కల్చరల్, జూన్ 1 ప్రభాతవార్త

ఏపీ బిసి న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఏపీ మోడల్ లాసెట్ పరీక్ష విజయవంతమైందని బిసి న్యాయవాదుల సంఘం రాష్ట్ర కన్వీనర్ సాకే నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఈ మోడల్ లాసెట్ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తామని ఇది తొమ్మిదవదని తెలిపారు. అనంతపురం నెహ్రూ స్కూల్‌లో నిర్వహించిన మోడల్ లాసెట్ పరీక్షను అభ్యర్థులు సద్వినియోగం చేసుకున్నారని, ఈ పరీక్ష నిర్వహించినందుకు అభ్యర్థులు హర్షం వ్యక్తం చేశారని అభ్యర్థులు ప్రధాన పరీక్షను కూడా బాగా రాయాలని సాకేనరేష్ ఆకాంక్షించారు. అనంతరం ఈ పరీక్షలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో మార్కులు వచ్చిన అభ్యర్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ప్రథమ బహుమతి కె.యశస్వీత, ద్వితీయ బహుమతి ఎ.గౌస్, తృతీయ బహుమతి ఎ.సాదిక్ హుస్సేన్‌లకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ వెంకటస్వామి, సచివాలయం ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి లక్ష్మినారాయణ, న్యాయవాదులు రఘు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ లా సెట్ పరీక్షలో మొదటి బహుమతి అందజేస్తున్న నిర్వాహకులు

ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న బదిలీలు, పదోన్నతుల సమస్యలపై డిఇఓకు వినతి

అనంతపురం న్యూటౌన్, జూన్ 1 ప్రభాతవార్త

జిల్లావ్యాప్తంగా ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులలో ఎదురవుతున్న అనేక సమస్యల విషయంలో వేలాది మంది ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. కావున ఈ క్రింది సమస్యలను సకాలంలో పరిష్కరించి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్‌బాబుకి ప్రాతినిధ్యం చేయడం జరిగిందని ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సి రాజుద్దీన్, పూర్వ రాష్ట్ర కార్యదర్శి బి.నర్సింహులు, జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ వెంకటరమణ నాయకులు లక్ష్మినారాయణ, ఈశ్వరయ్య, గోపాల్ నాయక్, తిప్పే స్వామి, రామ్మూర్తి, సయ్యద్ కలీం, నసురుల్ల, ఇందాదుల, పూలబాషా, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పలు సమస్యలను డిఇఓ దృష్టికి తీసుకెళ్లారు.

మోడల్ లా సెట్ పరీక్షలో మొదటి బహుమతి అందజేస్తున్న నిర్వాహకులు

అబ్బుర పరచిన ఇళయరాజా లైవ్ మ్యూజికల్ ఈవెంట్

అనంతపురం న్యూటౌన్, జూన్ 1 ప్రభాతవార్త

విజయరాఘవన్ సమర్పణలో, అనంత ఉపాధ్యాయ కళాసమితి వారు స్థానిక లలిత కళా పరిషత్ నందు ఇళయరాజా జన్మదినాన్ని పురస్కరి ంచుకొని నిర్వహించిన శివపూజకు చివురించిన సిరి సిరి మువ్వ, ఇళయరాజా సంగీత విభావరి ప్రేక్షకులను ఎంతగానో అలరించింది. సంగీత విభావరి వర్ధమాన గాయనీ గాయాలకు ఇళయరాజా స్వరపరచిన ఎన్నో హిట్ పాట లను ఆలపించి ప్రేక్షకులను మంత్ర ముగ్ధుల్ని చేశారు. తాడేపల్లి గూడెంకు చెందిన మాస్ట్రో మెలోడీస్ ఆర్కెస్ట్రా వాద్యసహకరం అందించిన ఈ కార్యక్ర మంలో గాయకులు.. శివ పూజకు చివురించిన, అబ్బనీ తీయని దెబ్బ, లలిత ప్రయంకలం విరిసినది, చేమకు చెమక్ చాం, రాస లీల వేళ, అల్లి బిల్లి కలలా రావే, నెలరాజా ఇటు చూడరా, హలో గురు ప్రేమ కోసమే నాయ్ జీవితం లాంటి పాటలు పాడి ఆనందింప జేశారు. గాయకులు శ్రీ విజయ రాఘవన్, బాల మురళి, రామంజీ, చంద్ర మోళి, పవన్, దాదా ఖలందర్, శ్రీనివాస్, చంద్ర, శ్రీదేవి, విజయలక్ష్మి, డాక్టర్ శాంతి ప్రియ, లక్షీ రాయల్, చరిత, శుభమంగళ పాల్గొన్నారు.

ఆలపిస్తున్న సింగర్స్

దేశం కోసం సర్వస్వాన్ని దారపోసిన చింతలచెరువు హంపమ్మ
- ఆమె త్యాగనిరతికి జోహార్లు పలుకుతున్న ప్రజానీకం

అనంతపురం, జూన్ 1 ప్రభాతవార్త బ్యూరో

ఆంగ్లేయుల పాలనను తరిమికొట్టాలని మహాత్మాగాంధీ చేపట్టిన స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా ఓ మహిళ తాను సైతం అంటూ తన ఆస్తిపాస్తులన్నీ స్వాతంత్ర్య ఉద్యమానికి దారపోసిన ఘనత పెద్దవడుగూరు మండలం చింతలచెరువు హంపమ్మకే దక్కుతుంది. ఆమె త్యాగనిరతికి ప్రజానీకం ఆమెకు జోహార్లు పలుకుతున్నారు. 1933 డిసెంబర్‌లో చేపట్టిన హరిజన యాత్ర సందర్భంగా మహాత్మాగాంధీ ఆంధ్రప్రదేశ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా రాయలసీమ ప్రాంతంలోని గుత్తి తాలూకాలోని పెద్దవడుగూరులో గాంధీజీ చేసిన పర్యటన అనంతపురం జిల్లాకు చిరస్మరణీయ క్షణంగా మారింది. గాంధీజీ 1934 జనవరి 3న తన సహచరులు మల్కానీ, మౌలానా సుభాని, మాగంటి బాపినీడుతో కలిసి పెద్దవడుగూరు చేరుకున్నారు. మద్రాస్ మెరీనా బీచ్‌లో జరిగిన హరిజన యాత్రలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గుత్తివాసులు న్యాయవాది పట్టు కేశవపిళ్ళై, చిన్నరెడ్డి పాల్గొనగా వారికి స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుకు తీసుకవెళ్లేందుకు ఆర్థిక వనరులు అవసరమని ఈ సందర్భంగా గాంధీజీ తెలిపారు. తదుపరి కుమ్మెత చిన్నరపరెడ్డి ఆహ్వానం మేరకు గాంధీజీ పెద్దవడుగూరుకు వచ్చారు. గుత్తి రైల్వే స్టేషన్ నుండి తన కారులో గాంధీజీని తీసుకొని పెద్దవడుగూరులో వున్న తన ఫ్యాక్టరీలో బస ఏర్పాటు చేశారు. నాలుగు రోజులు అక్కడ బస చేసిన గాంధీజీ ఒకరోజు ఉదయం ఉరవకొండ, మరో రోజు కదిరి మరో రోజు ధర్మవరం సందర్శించి రాత్రి పెద్దవడుగూరు చేరే వారు. ఆయన స్వాతంత్ర్య ఉద్యమం కోసం విరాళాలు ఇచ్చేందుకు తాను బసచేసిన గ్రామానికి రావచ్చని చెప్పారు.

గాంధీజీని చూడటానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో సమావేశ స్థలం చుట్టూ గుమిగూడారు. వేదికను 8 అడుగుల ఎత్తులో నిర్మించారు. ఈ సందర్భంగా దాదాపు 12 వేల మంది గుమిగూడారు. వేదిక దగ్గర మహిళల కోసం ప్రత్యేక ఏర్పాటు చేశారు. స్వచ్ఛంద సేవాదళ్ నాయకుడు కె.నారాయణరెడ్డి ప్రజలు శాంతియుతంగా ఉండేలా చూసుకున్నారు, దాదాపు 50 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు. గాంధీజీ ఉదయం 7 గంటలకు వేదిక వద్దకు చేరుకున్నారు. అక్కడ నుండి చిన్నరపరెడ్డి ఖద్దరు పూలమాల వేసి గాంధీజీని వేదికపైకి సాదరంగా ఆహ్వానించారు. తరువాత, కమ్మర సాంబయ్య దైవ ప్రార్థనతో సమావేశాన్ని ప్రారంభించారు. గాంధీజీ సమావేశాన్ని ప్రారంభించి అంటరానితనం, భారత స్వాతంత్ర్య ఉద్యమం యొక్క ప్రాముఖ్యతపై ప్రసంగించారు. ఆయన హిందీ ప్రసంగాన్ని సత్యనారాయణ తెలుగులోకి అనువదించారు. స్వాతంత్ర్య ఉద్యమానికి ఆర్థిక సహాయం కూడా అవసరం కాబట్టి త్యాగాలు చేయడం ద్వారా తమ దేశభక్తిని ప్రదర్శించాలని గాంధీజీ ప్రజలకు పిలుపునిచ్చారు. దీంతో దేశభక్తి కలిగిన మహిళ చింతలచెరువు హంపమ్మ స్పందించి ఆమె తొలుతుగా 1,116 రూపాయల విరాళం అందచేశారు. దీంతో హర్షం వ్యక్తం చేసిన గాంధీజీ దేశభక్తి, స్వాతంత్ర్యం పట్ల ఆమెకు వున్న తాపత్రయానికి తన్మయులై ఆమెకు నమస్కరించి తన ప్రసంగాన్ని కొనసాగించారు. ప్రసంగం ముగిసిన తర్వాత, హంపమ్మ తన డబ్బు బంగారు ఆభరణాలతో పాటు గాంధీ వద్దకు తిరిగి వచ్చింది, అనంతరం ఆమె మంగళసూత్రంతో పాటు ఆమె వద్ద ఉన్న మొత్తం డబ్బును గాంధీజీకి విరాళంగా ఉద్యమానికి అందచేశారు. ఆమె దాతృత్వాన్ని దేశభక్తిని గమనించిన వారు పురుషులు, స్త్రీలు అనే తారతమ్యం లేకుండా జాతి సంక్షేమం కోసం తమ డబ్బు బంగారు ఆభరణాలను విరాళంగా ఇచ్చారు. వేదిక నుండి బయలుదేరుతున్నప్పుడు గాంధీజీ చింతలచెరువు హంపమ్మను ఆ విధంగా సభకు స్ఫూర్తినిచ్చినందుకు అభినందించారు. ఆ సందర్భంగా గాంధీ కస్తూర్బా నిధికి దాదాపు 27 వేల రూపాయలు, 5.5 కిలోల బంగారాన్ని ప్రజలు విరాళంగా ఇచ్చారు. గాంధీజీ వేదిక మీద మొదటిసారిగా విరాళం ఇచ్చిన మొట్టమొదటి మహిళగా పెద్దవడుగూరు సమీపంలోని చింతలచెరువు గ్రామానికి చెందిన హంపమ్మను ఆ గ్రామ ప్రజలతో పాటు ప్రజానీకం గుర్తుంచుకుంటారు. ఆమె సేవానిరతికి జోహార్లు పలుకుతున్నారు. ఈ విధంగా దేశం కోసం హంపమ్మ త్యాగం చరిత్రలో నిలిచిపోయింది. ఆమె త్యాగనిరతి వృధా కాకాకుండా ఆమె త్యాగ నిరతికి గుర్తుగా పెద్దవడుగూరు మండల పాఠశాలకు హంపమ్మ పేరు పెట్టి హంపమ్మ కీర్తిని చాటేలా ఒక శిలాఫలకంతో పాటు ఆమె విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

నియోజకవర్గ వైకాపా సమన్వయ కర్త సాకే శైలజానాథ్‌ను కలిసిన దాసరి వెంకటరమణ

శింగనమల, జూన్ 1 ప్రభాతవార్త

మాజీ మంత్రి నియోజకవర్గ వైకాపా సమన్వయ కర్త డా.సాకే శైలజానాథ్‌ను ఆదివారం మండల పరిధిలోని నాగలగుడ్డం కు చెందిన వైఎస్ఆర్‌సిపి నాయకులు దాసరి వెంకటరమణ రామస్వామి దేవాలయంలో కలిశారు. జూన్ 4వ తేది వైసిపి పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమంపై మండల వైసిపి నాయకులు, కార్యకర్తలతో సాకే శైలజానాథ్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు దాసరి వెంకటరమణ పాల్గొన్నారు.

సాకే శైలజానాథ్‌తో కలిసిన వైసిపి నాయకులు దాసరి వెంకటరమణ

నిర్ణీత సమయంలో రేషన్ సరఫరా సక్రమంగా జరపాలి
- డిప్యూటీ తహశీల్దారు ప్రకాష్‌రావు

శింగనమల, జూన్ 1 ప్రభాతవార్త

ప్రభుత్వం చౌకధాన్యపు డిపోల ద్వారా నిర్ణీత సమయంలో రేషన్ సరఫరా సక్రమంగా జరపాలని డిప్యూటీ తహశీల్దారు ప్రకాష్‌రావు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ఆదివారం డిప్యూటీ తహశీ ల్దారు ప్రకాష్‌రావు, సిఎస్‌డిటి చంద్రకళ, డీలర్ నాగమణి, రేషన్ షాపులో రేషన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. ప్రతి నెలా 1వ తేది నుంచి 15వ తేది వరకు రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నాయీబ్రా హ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఆదినారాయణ, ఆయకట్టు చైర్మన్ బోయ సత్యనారాయణ, సి.వెంకటేష్, విఆర్ఓ తాతయ్య, మాసుల్ చంద్రమోహన్, డీలర్లు సత్యనారాయణ, వెంకటనారాయణ, శివ, మహ బూబ్‌బాషా, ఎరిస్వామి, కాయల ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ పంపిణీ చేస్తున్న టిడిపి జిల్లా అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి

సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ సుంకన్న మృతి

శింగనమల, జూన్ 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని కల్లుమడి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ సుంకన్న ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న శింగనమల మండల సమితి తరుపున సిపిఐ మండల కార్యదర్శి మధు యాదవ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి చేనేత మధు, రైతు సంఘం మండల కార్యదర్శి కె.చంద్రశేఖర్, రామసు బ్బారెడ్డి, సురేష్, నల్లప్ప, తదితరులు కల్లు మడి గ్రామంలోని సుంకన్న నివాసానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

కామ్రేడ్ సుంకన్న భౌతిక కాయానికి నివాళులు అర్పిస్తున్న సిపిఐ నాయకులు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

రామగిరి, జూన్ 1 ప్రభాతవార్త

మండలంలోని పెనుబోలు సమీపంలోని జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కనగానపల్లి మండలం పరవతదేవరపల్లికి చెందిన కురుబ ఈశ్వరయ్య (56) చెన్నేకొత్తపల్లి నుంచి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా పెనుబోలు సమీపంలోకి రాగానే ద్విచక్ర వాహనం అదుపు తప్పి సమీపంలోని డివైడర్‌కు ఢీకొని తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య ఈశ్వరమ్మ, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. రామగిరి ఏఎస్ఐ ప్రసాద్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

కురుబ ఈశ్వరయ్య (ఫైల్‌ఫోటో)

పర్వతనేని శ్రీధర్‌బాబుకు శుభాకాంక్షలు తెలిపిన డేగల కృష్ణమూర్తి

శింగనమల, జూన్ 1 ప్రభాతవార్త

జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్‌బాబు జన్మదినం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ కార్యనిర్వహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి, నిట్టూరు శివాజీ, కోయగూర పెద్దన్న, చెంద్రాయుడు, తిప్పన్న, గురుగుంట్ల నారాయణస్వామి పూలబొకేను అందించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

పర్వతనేని శ్రీధర్‌బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న డేగల కృష్ణమూర్తి

ట్రెండ్‌కు కేరాఫ్‌గా మింత్రా

అనంతపురం కల్చరల్, జూన్ 1 ప్రభాతవార్త

భారతదేశంలోని ప్రముఖ ఫ్యాషన్, సౌందర్యం, జీవనశైలి ఉత్పత్తులకు గమ్యస్థానాలలో ఒకటైన మింత్రా, జూన్ 12 వరకు తన ఫ్లాగ్‌షిప్ ఎండ్ ఆఫ్ రీజన్ సేల్ 22

పారదర్శకంగా రేషన్ దుకాణాల వద్ద రేషన్ పంపిణీ

ఇంటింటికీ రేషన్ స్కీముతో ప్రజాధనం రూ.1,600కోట్లు వృథా - పేదల బియ్యాన్ని పక్కదారి పట్టించి జేబులు నింపుకున్న వైసీపీ నేతలు - గత ఐదేళ్లలో రూ.45వేల కోట్ల విలువైన రేషన్ బియ్యం అక్రమ రవాణా - వీధి చివర, ఊరి చివర ఉన్న ఎం.డి.యుల వద్ద క్యూ కట్టే దుస్థితికి ఇక సెలవ్ - రేషన్ మాఫియాకు చెక్ పెట్టడమే లక్ష్యంగా రేషన్ దుకాణాల వద్ద రేషన్ పంపిణీ

మడకశిర టౌన్ జూన్ 1 ప్రభాతవార్త ,

పేద ప్రజలకు రెండు రూపాయలకే కేజీ బియ్యాన్ని అందించిన ఘనత దివంగత నేత ఎన్టీ రామారావు . ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు . విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబులకి దక్కుతుందని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు . ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ చౌక దుకాణం ను ఎమ్మె ల్యే రాజు చేతులమీదుగా ప్రారంభించారు ,రేషన్ పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఉండేందుకు, పారదర్శకంగా ప్రతి పేదవాడికి రేషన్ అందేలా చూడడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం రేషన్ షాపుల వద్దే రేషన్ పంపిణీకి శ్రీకారం చుట్టిందని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు అన్నారు. మడకశిరలోని తాజ్ క్లినిక్ వద్ద రేషన్ దుకాణాన్ని పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించి, లబ్ధిదారులకు రేషన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ఎం. ఎస్.రాజు మాట్లాడుతూ:జగన్మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో పేద వాడి నోటి వద్ద ముద్ద కూడా లాక్కున్నారన్నారు. పేదవాళ్లకు ఇచ్చే రేషన్ బియ్యా న్ని సైతం పక్కదారి పట్టించి తమ జేబులు నింపుకున్న నీచ చరిత్ర వైసీపీ నేతలది. జగన్ ఐదేళ్ల పాలనలో రూ.45వేల కోట్ల విలువైన పేదల రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టించారంటే పేదల సంక్షేమం పట్ల జగన్మోహన్ రెడ్డికి, వైసీపీ నేతలకు ఎలాంటి చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చు. కరోనా కష్టసమయంలో కేంద్రం ఇచ్చిన బియ్యం పేదలకు ఇవ్వకుండా వైసీపీ నేతలు అడ్డగోలుగా దోచుకున్నారు. నెలకు రెండుసార్లు(రాష్ట్ర రేషన్ మరియు కేంద్రం ఇచ్చిన రేషన్) రేషన్ ఇవ్వాల్సిన పరిస్థితుల్లో కేవలం ఒక్కసారి మాత్రమే రేషన్ ఇచ్చి చేతులు దులుపుకున్న పేదల ద్రోహి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు.కాకినాడ పోర్టు ద్వారా 30లక్షల మెట్రిక్ టన్నులను విదేశాలకు ఎగుమతి చేసినట్లు రికార్డులు చెబుతున్నాయి. కాకినాడలో తిష్టవేసిన వైసీపీ రేషన్ మాఫియా నేతలు కాకినాడను రేషన్ మాఫియాకు అడ్డాగా మార్చారు. వైసీపీ ప్రభుత్వం ప్రజాధనంతో తెచ్చిన 9,260 రేషన్ వాహనాలు(ఎ ం.డీ. యూ)ను కేవలం రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టించడానికే వాడు కున్నారు. ఇంటింటికీ రేషన్ అని చెప్పి, వీధి చివర లేదంటే గ్రామం చివర్లో వాహనం పెడితే పేదలంతా పనులు మానుకుని అక్కడికి వెళ్లి రేషన్ తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొంది. రేషన్ బండి ఎప్పుడు వస్తుందా అని పేద లు పనులు మానుకుని పడిగాపులు పడా ల్సిన పరిస్థితి ఉండేది. రేషన్ కూడా అరకొరగా ఇచ్చి, మిగి లిన రేషన్‌ను వైసీపీ నేతలు దోచుకునేవారు. ఈ రేషన్ వాహనాల కోసం ప్రజాధనం రూ.1,600కోట్లు వృథా చేసి, ఆ భారా న్ని ప్రజలపై మోపిన పేదల ద్రోహి జగన్మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు .రేషన్ మాఫి యాకు చెక్ పెట్టాలని, పేదల

ప్రభుత్వ చౌక దుకాణంను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజు,

ందరికీ రేషన్ పారదర్శకంగా అందించాలనే సదుద్దేశంతో కూటమి ప్రభుత్వం సంచలనాత్మకమైన నిర్ణయం తీసుకుంది. రేషన్ షాపుల ద్వారా రోజుకు రెండు పూ టల రేషన్ ఇచ్చేలా చర్యలు చేపట్టింది. రేషన్ కోసం ఎవ రూ పనులు మానుకోకుండా తమకు వీలున్న సమయంలో రేషన్ తీసుకునే వెసులుబాటు కల్పించింది. నెలకు 15రోజులు పాటు రేషన్ షాపుల వద్ద రేషన్ అందించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసు కుంది. రేషన్ మాఆ యా కోరలు పీకేందుకు, ప్రజా ధనాన్ని వృథా కాకుండా చూసేందుకు ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబా బుగారు కంకణం కట్టుకున్నార న్నారు.రేషన్ లబ్ధిదారులంతా తమకు వీలున్న సమయంలో రేషన్ షాపుల వద్ద రేషన్ తీసుకోవాలని కోరుతున్నాను. గతంలో మాదిరి రేషన్ తీసుకునేందుకు పనులు మానుకో వాల్సిన అవసరం ఇకపై ఉండదు. ఎక్క డైనా రేషన్ పక్కదారి పట్టినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవడానికి కూటమి ప్రభుత్వం వెనకడుగు వేసే పరిస్థితి ఉండ దని ఎం.ఎస్.రాజు హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, మున్సిపల్ ఆపధర్మ చైర్ పర్సన్ వెంకట లక్ష్మమ్మ. కౌన్సిలర్లు నరసింహా రాజు . సుభద్ర నాగేంద్ర . మేఘన రమేష్ . బలరాం .హనుమంతు . మైనార్టీ టిడిపి నాయకులు మాధవరాజు .జిల్లా అధ్యక్షుడు భక్తర్, తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు . రేషన్ షాప్ డీలర్లు .పార్టీ నాయకులు, కార్యకర్తలు . లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

నిర్ణీత సమయాలలో రేషన్ సరఫరా సక్రమంగా జరగాలి

- సరైన కొలతలతో సరకులు అందించాలి - బాలికలను ఉన్నత చదువులు చదివించాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

కూడేరు, జూన్ 1 ప్రభాతవార్త

కూడేరు మండలం కమ్మూరు గ్రామంలో రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసి.. కార్డుదారుల ఇంటిలో జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ భోజనం చేశారు. ప్రభుత్వ చౌక దుకాణాల ద్వారా నిర్ణీత సమయాలలో రేషన్ సరఫరా సక్రమంగా జరగాలని కలెక్టర్ ఆదేశించారు. ఆదివారం కూడేరు మండలం కమ్మూరు గ్రామంలో ప్రజా పంపిణీ వ్యవస్థలో ప్రభుత్వ చౌక దుకాణాల ద్వారా రేషన్ సరఫరా పునః ప్రారంభ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ చౌక దుకాణాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సరైన కొలతలతో ప్రభుత్వ చౌక దుకాణాల ద్వారా సరకులు అందిం చాల న్నారు. ప్రతి నెల ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం 8.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, సాయంత్రం 4.00 గంటల నుంచి రాత్రి 8.00 గంటల వరకు రేషన్ షాపులలో కార్డుదా రులకు సరుకులు అందించాలన్నారు. ఈ సందర్భంగా బియ్యం బాగుందా, ఎంత తూకం ఉంటుంది, ఇక్కడి నుంచి ఇంటికి ఎలా తీసుకువె శతారు. అంటూ పలు వివరాలు కార్డుదారులతో ఆరా తీశారు.

అనంతరం గ్రామంలో పలు వురు కార్డుదారుల ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వం అందించిన బియ్యం నాణ్య తగా ఉందా, అందరూ వాడుకుం టున్నారా, అన్నం బాగా అవుతోందా, వారి వారి కుటుంబ సభ్యుల గురించి, ఇతర అంశాల గురించి జిల్లా కలెక్టర్ వారితో అడిగి తెలుసుకు న్నారు. కార్డుదారులు ఉమ,నాగరాజు, చిట్టెమ్మ, డి.రామాంజనేయులు ఇంటికి వెళ్లి ఆ ఇంటిలోని సభ్యులతో బియ్యం ఎన్ని కేజీలు తీసుకున్నారు, డబ్బులు ఏమైనా చెల్లించారా? చక్కెర తీసుకున్నారా అని ఆరా తీశారు.

కార్డుదారురాలు ఇంటిలో భోజనం చేసిన జిల్లా కలెక్టర్ : ఈ సందర్భంగా గ్రామంలోని కార్డుదారురాలు చిట్టెమ్మ ఇంటికి వెళ్లి రేషన్ బియ్యంతో చేసిన అన్నాన్ని ఆర్డిఓ, చిట్టెమ్మ కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ రుచి చూశారు. అప్పుడు అక్కడ ఉన్న మల్లేష్ కుమార్తె ఆర్.దీక్షను ఎంతవరకు చదివావు అని అడిగారు. 10 వ తరగతి వరకు చదివానని, ప్రస్తుతం చదవట్లేదని తెలిపింది. చదువు కొనసాగించాలని ఉందా..? అని కలెక్టర్ అడిగినప్పుడు అవునని ఆ అమ్మాయి సమాధానం ఇచ్చింది. తాను ఎస్ఎస్సి ఒక సబ్జెక్ట్ ఫెయిల్ అయి మరలా సప్లిమెంట్ రాశానని కలెక్టర్‌కి తెలిపింది. అనంతరం కలెక్టర్ అక్కడే ఉన్న వీఆర్వో రామకృష్ణ, తహసీల్దార్‌లకు పదో తరగతి పాస్ అయిన తర్వాత ఆ అమ్మాయి తల్లిదండ్రులతో మాట్లాడి ఇంటర్‌లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆ అమ్మాయి చదువుకునేందుకు ఆర్థిక ఇబ్బం దులు పడకుండా అనంత ఆణిముత్యాల పథకం ద్వారా చదివిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. బాలికల చదువులను మధ్యలోనే ఆపకుండా ప్రభుత్వ కళాశాలలో చదివించాలని సూచించారు. గొట్కూరు అనిత ఐదు వరకు చదివానని, కూడేరులోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో ఆరో తరగతిలో సీట్ కావాలని జిల్లా కలెక్టర్‌ను కోరింది. తుమ్మల యోగాశ్రీ కురుగుంట కళాశాలలో ఇంటర్‌లో సీట్ కావాలని జిల్లా కలెక్టర్‌కు అర్జీ ఇచ్చింది. పలువురు ప్రజలు తమ సమస్యలపై అర్జీలను అందించి పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, తహసిల్దార్ మహబూబ్ బాషాతో పాటు కూడేరు, ఆత్మకూరు మండలాల సిఎస్డిటి లక్ష్మిదేవి, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ సరుకులను అందజేస్తున్న కలెక్టర్

లబ్ధిదారుని ఇంటిలో భోజనం చేస్తున్న కలెక్టర్

వెన్నుపోటు దినం" విజయవంతం చేద్దాం..!!

మడకశిర టౌన్ జూన్ 1 ప్రభాతవార్త

వైసిపి నాయకులకు దిశానిర్దేశం చేసిన శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మడకశిర పట్టణంలోని వైయస్సార్ సర్కిల్లో మాజీ మంత్రి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ నాయకులు కార్య కర్తల తో కలిసి వెన్నుపోటు దినం పోస్టర్లను విడుదల చేశారు. ఆదివారం పట్టణం లోని వైయస్సార్ సర్కిల్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జూన్ 4వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిం చదలచిన "వెన్నుపోటు దినం" నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా నియోజకవర్గ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సం ఖ్యలో తరలిరావాలని జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ అన్నారుఖి అనం తరం విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ మాట్లా డు తూ: వైయ స్సార్ పార్టీ ఇది అన్ని వర్గాల ప్రజల పక్షాన నిలబ డాల్సిన సందర్భమని ప్రజల ఆకాంక్షను ప్రతిబింబించే కార్యక్రమం కాబట్టి ప్రజలను నిలువునా మోసగించిన కూటమి ప్రభుత్వంపై వారి పక్షాన శాంతి యుతంగా ఈ కార్యకమం చేపడుతోందని, వైయస్ ఆర్‌సీపీ క్యాడర్ అంతా క్రియాశీ లకంగా దీనిలో పాల్గొనాలని ఆయన పిలుపు నిచ్చారు.

ప్ర జల పక్షాన పోరాడేందుకు వైఎస్సార్ కాం గ్రెస్ పార్టీ ఎప్పుడూ ముం దుంటుందన్నారు. ఈ కార్యక్ర మంలో హిందూపురం పార్ల మెంట్ ఇం చార్జ్ రమే శ్‌రెడ్డి. వైసిపి పార్టీ సమ న్వయకర్త ఈరలక్కప్ప మా జీ మంత్రి నర్సేగౌడ్, సం యు క్త కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి జిబి ,శివకు మార్ . రాష్ట్ర వక్కలిగ అనుబం ధ విభాగ అధ్య క్షులు రంగే గౌడ్ , ఆనందరంగారెడ్డి . మండల కన్వీనర్ రామిరెడ్డి . మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ జయ పద్మ హనుమం తు . నియోజ కవర్గం వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లను విడుదల చేస్తున్న వైకాపా పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్

కూటమి వచ్చాకే రేషన్ బియ్యం అక్రమ రవాణాకు చెక్ పడింది

- రేషన్ బియ్యం ప్రతి పేదవాడికి కచ్చితంగా అందాల్సిందే - ఎక్కడ తప్పు జరిగినా చర్యలు తప్పవన్న ఎమ్మెల్యే పరిటాల సునీత - నసనకోట, మేడాపురం పంచాయతీలలో పాత విధానంలో రేషన్ పంపిణీ ప్రారంభం - ఈపాస్ మిషన్లతో అవినీతికి అడ్డుకట్ట వేశామన్న సునీత

రామగిరి, జూన్ 1 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం వచ్చాకే.. రాష్ట్రంలో రేషన్ బియ్యం అక్రమ రవాణాకు చెక్ పడిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం నసనకోటలో మరియు చెన్నేకొత్తపల్లి మండలం, మేడాపురంలో ప్రభుత్వం తాజాగా తీసుకొచ్చిన పాత విధానంలో రేషన్ పంపిణీని ప్రారం భించారు. పేదలకు ఎమ్మెల్యే సునీత చేతుల మీదుగా రేషన్ అందజేశారు. అనంతరం 65 ఏళ్ల పైబడిన వృద్ధుల ఇంటి వద్దకు వెళ్లి రేషన్ అందించారు. ఈ కార్య క్రమంలో అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వ హయాంలో వాహ నాల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేస్తున్నామని చెప్పి పెద్ద దోపిడీకి తెర లేపారన్నారు. దీని వలన ఇంటి వద్ద రేషన్ అందకపోతే..చాలా మంది ప్రతి నెల రేషన్ తీసుకోలేకపోయారన్నారు. చాలా మంది కూలి పనులకు కూడా వెళ్లకుండా రేషన్ కోసం ఎదురు చూసే పరిస్థితి ఉండేదన్నారు. పైగా రేషన్ సరఫరా చేయకుండా దానిని పెద్ద ఎత్తున పక్కదారి పట్టించారన్నారు. కూట మి ప్రభుత్వం వచ్చాక ఈ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేశారన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయిలో సమీక్ష చేసి పాత విధానంలో రేషన్ పంపిణీ చేసేలా మంచి నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఏదైనా కొత్త విధానం తీసుకొస్తే ప్రజలకు ఉపయోగపడాలి కానీ.. ఇబ్బం దులు తీసుకు రాకూడదన్నారు. గతం లో తాను పౌరసర ఫరాల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఈపాస్ మిషన్లు తీసుకొ చ్చామ న్నారు. దీనిని అర్థం చేసుకునేందుకు ప్రజలకు కొంత ఇబ్బంది పడి నా.. అవినీతి లేకుండా రేషన్ క్రమం తప్పకు ండా అందించేందుకు ఈ విధానం ఎంతగానో ఉపయోగపడిందన్నారు. నేటికీ అదే విధానంలో రేషన్ పంపిణీ జరుగుతోందన్నారు. ఇక నుంచి నెలకు మొదటి 15 రోజులు ఉద యం, సాయంత్రం వేళల్లో సరుకులు పంపిణీ చేస్తారన్నారు. వికలాం గులు, వృద్ధులకు నేరుగా ఇళ్ల వద్దకే వెళ్లి రేషన్ అందిస్తారన్నారు. డీలర్లు ఎక్కడా చిన్న తప్పిదానికి కూడా అవకాశం ఇవ్వకూడదన్నారు. ప్రజలకు తూకాల్లో తక్కువ ఇస్తున్నారని ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుం టామన్నారు. ఇది పేద ప్రజల కోసం తీసుకొచ్చిన విధానమని.. ఎక్కడా ఇబ్బందులు కలిగించవద్దని ఎమ్మెల్యే సునీత అన్నారు.

పాత విధానంలో రేషన్ పంపిణీ విధా నాన్ని ప్రారంబిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రేషన్ బియ్యం తూకాన్ని చూపుతున్న దృశ్యం

నార్పలలో జూన్ 4న వెన్నుపోటు దినం

- భారీగా తరలి రావాలని వైసిపి శ్రేణులకు పిలుపు - జనం కోసం జగన్.. జనం సేవ కోసం మనం - టిడిపి బెదిరింపులకు వైసిపి భయపడదు - మాజీ మంత్రి, నియోజకవర్గ సమన్వయ కర్త సాకే శైలజానాథ్

శింగనమల, జూన్ 1 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజల కోసం జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని, ఆ జనానికి సేవ చేయడం కోసం ఆయన నాయకత్వాన్ని బలపర్చడం కోసం ఆయన ద్వారా ప్రజల క్షేమాన్ని కాపాడటం కోసం మనందరం కృషి చేయాలని మాజీ మంత్రి నియోజకవర్గ సమన్వయ కర్త డాక్టర్ సాకే శైలజానాథ్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని రామాలయంలో జూన్ 4వ తేది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టనున్న వెన్నుపోటు దినం కార్యక్రమంపై మండల వైసిపి నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. అనంతరం వెన్నుపోటు దినం పోస్టర్లను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాకేశైలజానాథ్ మాట్లాడుతూ.. విద్యా రంగంలో మంత్రి నారాలోకేష్ అవగా హన లేకుండా వ్యవహరిస్తున్నా రని రెడ్ బుక్ పేరుతో వైకాపా నాయకులను, కార్యకర్తలను భయపెట్టిస్తే భయపడటానికి ఎవరూ లేరన్నారు. చివరికి రెడ్ బుక్కు టిడిపి నాయకులను ముంచుతుందన్నారు. తెనాలిలో నడి రోడ్డుపై యువకులను పోలీసులు కొడితే వైసిపి నాయకులు వాటిని చూసి భయపడ తారని అనుకోవడం మూర్కత్వం అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్నా రన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రజల కోసం ఎంత దూరమైనా వెళ్తామన్నారు. నియోజ కవర్గంలో అధికారాన్ని అడ్డంపెట్టుకుని వైసిపి ప్లెక్సీలను చింపడం దారుణమ ని, అదే మేము చింపితే చెప్పుకోవడానికి ఏమీ ఉండదని ఎద్దేవా చేశారు. పరిపాలన చేయకుండా రేకుల కుంట గ్రామం లో వైఎస్ఆర్ జెండా కట్టను ప్లెక్సీలను పీకడానికి టిడిపి పాలన చేస్తోం దన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, జూన్ 4వ తేదినార్పల మండలంలో వెన్నుపోటు దినం నిర్వహజంచడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్ర మా నికి నియోజకవర్గంలోని వైఎస్ఆర్‌సిపి నాయకులు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయ కులు తరి మెల వంశీ గోకుళ్‌రెడ్డి, బొమ్మనశ్రీరామిరెడ్డి, ఎన్‌వి.నారా యణ, శ్రీనివాసులు నాయక్, బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి, తరిమెల భాస్కర్‌రెడ్డి, మండల కన్వీనర్ బాలకృష్ణ, గురుమూర్తి రెడ్డి, నూర్ మహ్మద్, పూల ప్రసాద్, బెస్త వెంకట నారాయణ, నవీన్‌కుమార్, దాసరి వెంకటరమణ, దుద్దుకుంట భాస్కర్‌రెడ్డి, ఎల్.నాగరాజ్, నల్లపరెడ్డి, ఆదిరెడ్డి, తిరుపతయ్య, వెంకట రమణ, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నియోకవర్గ ఇన్‌చార్జ్ సాకే శైలజానాథ్

పోస్టర్లను విడుదల చేస్తున్న వైసిపి నేతలు

ఈపాస్ మిషన్లతో రేషన్ బియ్యం అవినీతికి చెక్

రేషన్ బియ్యం ప్రతి పేదవాడికి కచ్చితంగా అందాల్సిందే - ఎక్కడ తప్పు జరిగినా కఠిన చర్యలు.. ఎమ్మెల్యే పరిటాల సునీత

చెన్నేకొత్తపల్లి, జూన్, 01 (ప్రభాతవార్త

రాష్ట్రంలో రేషన్ బియ్యం, ఎక్కడ, అక్రమ రవాణా, జరగకుండా, ఈపాస్ మిషన్లతో చెక్ పడిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. చెన్నే కొత్తపల్లి మండలం, మేడాపురంలో, కూటమి, ప్రభుత్వం తాజాగా తీసుకొ చ్చిన పాత విధానంలో, ఆదివారం, రేషన్ పంపిణీని ప్రారంభించారు. పేదల కు ఎమ్మెల్యే సునీత చేతుల మీదుగా రేషన్ అందజేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో వాహనాల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేస్తున్నామని చెప్పి పెద్ద దోపిడీకి తెర లేపారన్నారు. దీని వలన ఇంటి వద్ద రేషన్ అందకపోతే.. చాలా మంది ప్రతి నెల రేషన్ తీసుకోలేకపోయారన్నారు. చాలా మంది కూలి పనులకు కూడా వెళ్లకుండా రేషన్ కోసం ఎదురు చూసే పరిస్థితి ఉండేద న్నారు. పైగా రేషన్ సరఫరా చేయకుండా దానిని పెద్ద ఎత్తున పక్కదారి పట్టించారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయిలో సమీక్ష చేసి పాత విధానంలో రేషన్ పంపిణీ చేసేలా మంచి నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఏదైనా కొత్త విధానం తీసుకొస్తే ప్రజలకు ఉపయోగపడాలి కానీ.. ఇబ్బందులు తీసు కురాకూడ దన్నారు. గతంలో తాను పౌరసరఫరాల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఈపాస్ మిష న్లు తీసుకొ చ్చామన్నారు. దీనిని అర్థం చేసుకునేందుకు ప్రజలకు కొంత ఇబ్బంది పడి నా.. అవినీతి లేకుండా రేషన్ క్రమం తప్పకుండా అందిం చేం దుకు ఈ విధానం ఎంతగానో ఉప యోపడిందన్నారు. నేటికీ అదే విధానం లో రేషన్ పంపిణీ జరుగుతోందన్నారు. ఇక నుంచి నెలకు మొదటి 15 రోజులు ఉదయం, సాయంత్రం వేళల్లో సరుకులు పంపిణీ చేస్తారన్నారు. వికలాం గులు, వృద్ధులకు నేరుగా ఇళ్ల వద్దకే వెళ్లి రేషన్ అందిస్తారన్నారు. డీలర్లు ఎక్కడా చిన్న తప్పిదానికి కూడా అవకాశం ఇవ్వకూడదన్నారు. ప్రజలకు తూకాల్లో తక్కువ ఇస్తున్నారని ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుం టామన్నారు. ఇది పేద ప్రజల కోసం తీసుకొచ్చిన విధానమని.. ఎక్కడా ఇబ్బందులు కలిగించవద్దని ఎమ్మెల్యే సునీత అన్నారు, ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పంపిణీ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత..

ప్రజల సౌకర్యం కోసం ఇకనుంచి రేషన్ షాపుల్లోనే సరుకుల పంపిణీ - ఎమ్మెల్యే కాల్వ

రాయదుర్గం మే 1 ప్రభాతవార్త

ప్రజల సౌకర్యం కోసం ఇకనుంచి ప్రభుత్వచౌక ధాన్యపు డిపోల వద్దనే నిత్యవసర సరుకులు పంపిణీ చేయనున్నట్లు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు కాల్వ శ్రీనివాసులు పేర్కొన్నారు ఆదివారం పట్టణంలోని 11వ రేషన్ షాప్ లో తాసిల్దార్ నాగరాజు తెలుగుదేశం నాయకులతో కలిసి ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎండియు వాహనాలతో ఇంటి వద్దకే సరుకులు పంపిణీ అంటూ ఆర్భాటం చేసి తద్వారా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసినట్లు పేర్కొన్నారు ఇంటి వద్దకు అని చెప్పి ఎక్కడో వీధి చివరన వాహనాన్ని ఆపి బియ్యం పంపిణీ కొద్దిమందికే అందే విధంగా వ్యవహరించినట్లు ఆ పథకం ప్రజల్లో అబాసిపాలైందని పేర్కొన్నారు అందుకే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ పథకాన్ని రద్దుచేసి ప్రజలకు మేలు జరిగేలా ప్రతి ప్రతి లబ్ధిదారునకు రేషన్ అందేలా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు ఈ అవకాశాన్ని కోరారు ప్రజలు రేషన్ షాపుల్లో సరుకులను ఎప్పుడు వీలైతే అప్పుడు తీసుకోవచ్చని సూచించారు దీంతోపాటు సూపర్ సిక్స్ పథకాల్లో దశలవారీగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు గత వైసిపి ప్రభుత్వం 10 లక్షల కోట్లు అప్పు మిగిల్చిన ఒకపక్క అప్పులు కట్టుకుంటూ మరోపక్క సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు నిన్న జరిగిన ఒక కార్యక్రమంలో ముఖ్యమంత్రి దేవుడు అవకాశం ఇస్తే పెన్షన్లను మొత్తాన్నిఇంకా పెంచుతామని చెప్పి నట్లు పేదలను ఆదుకోవడంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉందన్నారు రాయ దుర్గం మున్సి పాలిటీ అభివృ ద్ధికి కట్టుబడి ఉన్నామని ఈ ఏడాది రూ10 కోట్ల అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు గాజుల వెంకటేశులు పోరాళ్ల పురు షోత్తం కడ్డీపూడి మాబు భాష కౌన్సిలర్లు పద్మజా శ్రీనివాసరెడ్డి పట్టణ అధ్యక్షుడు రాజు రేషన్ షాపులో డీలర్లు పాల్గొన్నారు

వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ సరుకులు అందిస్తున్న ఎమ్మెల్యే

నేడు గుత్తిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

- గుత్తి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జూన్ 1 ప్రభాతవార్త

సోమవారం గుత్తిలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని గుత్తి పట్టణంలోని పత్తికొండ రోడ్డులో ఉన్న వసుధ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందచేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్‌ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్ మెంట్‌ను వాట్సాప్‌